


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

ఎన్నికల్లో ప్రజలు బటన్ నొక్కితే జగన్ మైండ్ బ్లాక్ కావాలి. వాలంటీర్లకు మేము వ్యతిరేకం కాదు.. ప్రజలకు సేవ చేయాలి. వాలంటీర్లు వైసీపీకి సేవ చేస్తే మాత్రం వదిలిపెట్టం. జగన్ ను నమ్ముకుంటే వాలంటీర్లు జైలుకు వెళ్లాల్సి వస్తుంది. టీడీపీ వస్తే వాలంటీర్ ఉద్యోగాలు తీసేస్తామని చెబుతున్నారు. వాలంటీర్లలో జగన్ అభద్రతా భావాన్ని సృష్టిస్తున్నారు. ఓడిపోతామని తెలిసి జగన్ మానసిక ఆందోళనలో ఉన్నారు. వైసీపీని ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. -నారా చంద్రబాబునాయుడు


స్మగ్లర్లను జగన్ చేరదీస్తుంటే.. పోలీసులనే చంపేస్తున్నారు: చంద్రబాబు 5

ఇంత బరితెగింపా? కానిస్టేబుల్ హత్యపై తీవ్రంగా స్పందించిన లోకేష్ 5

అసెంబ్లీ వేదికగా అసత్యాలా? జగన్ ఆరోపణలను తిప్పికొట్టిన యనమల 8


# పులివెందులలోనే దిక్కులేదు కుప్పం రాగలరా!



జీడీ నెల్లూరు రా... కదలిరా సభలో చంద్రబాబునాయుడు ఆగ్రహం 2

## 24 కౌంట్‌డౌన్ కామెంట్రీ



ఇప్పటివరకూ ఐదు ప్రజాబడ్జెట్లు ప్రవేశపెట్టాం. 2024 జూన్‌లో మన ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇదే బడ్జెట్‌ను మరిన్ని మెరుగులతో మళ్లీ పెట్టుకుందాం. -జగన్

తొలి పొద్దు మలి పద్దు
ఐదేళ్లుగా సోది సద్దు
చట్రంలో తిరుగుతుంది
వైసీపీ గానుగెద్దు!!

బడ్జెటులో కనలేములె
అద్భుతాల మెరుపులు!
వైకాపా పాలనలో
మిగులు– 'అప్పు' చిప్పలు!!

ఒకటైనా.. ఐదైనా..
ఎవరికేమి లాభం..
అబద్ధాల లెక్కలకు
మురిసిపడున ప్రజానీకం!!

వైసీపీ పెడుతున్నది
ఓటు ఆన్ అకౌంటు..
ఓటర్లే తేల్చగలరు..
వీళ్ల బ్యాలెన్స్ షీటు.!

-మహాదేవ

## నేడు ఢిల్లీకి చంద్రబాబు

2

## ఏదీ జగన్ మార్క్?

దళితులను ఊచకోత కోయడమా?: చంద్రబాబు 2

## మీ కథలు తేలుస్తా

వైసీపీ అక్రమార్కులకు చంద్రబాబు హెచ్చరిక 4

## అండగా ఉంటాం... ధైర్యంగా ఉండండి

- కార్యకర్తల కుటుంబాలకు భువనమ్మ భరోసా
- ఘనస్వాగతం పలికిన మంగళగిరి ప్రజలు
- అడుగడుగునా హారతులు, నీరాజనాలు

6



## నాన్న రాజ్యం.. కొడుకు భోజ్యం

- అసాంఘిక శక్తులుగా వైసీపీ పుత్రరత్నాలు
- అమాత్యులు, ఎమ్మెల్యేల పిల్లల దందాగిరీ
- కోట్లకు కోట్లు మింగేసిన వైనం..
- ఒక్కొక్కరి అక్రమార్జన వంద కోట్లకు పైబడే..
- నియోజకవర్గాలను పీల్చి పిప్పిచేస్తున్న వైనం
- షాడో పాలనకు దేరా లేపిన వైసీపీ రాజకీయం

కొడుకుల్ని వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్న తండ్రులు!

- వివరాలు 14,15 లో..


లోపలి పేజీల్లో..

ఓట్ల దొంగలపై సీబీఐ విచారణ జరిపించాలి సీఈఓకు అచ్చెన్నాయుడు ఫిర్యాదు 9

పథకాల్లో కోతలు, పన్నుల మోతలు - బుచ్చయ్య చౌదరి 10

జగన్ కనుసన్నల్లోనే ఎర్రచందనం స్మగ్లింగ్ - భూమిరెడ్డి 12

సామాన్యుల కష్టాలపై చర్చిద్దామంటే టీడీపీ సభ్యుల సస్పెన్షన్ 13

సర్పంచ్‌లపై విరిగిన లాఠీ అసెంబ్లీ పరిసరాల్లో ఉద్రిక్తత 13

మంగళగిరి చేనేత చీరలో అమ్మ మరింత అందంగా ఉంది కదూ! 11

చైతన్యరథం

# పులివెందులలోనే దిక్కులేదు

# కుప్పం రాగలరా!



- వైసీపీ పెత్తందారులకు చంద్రబాబు హెచ్చరిక
- ఇక ఎర్రచందనం స్మగ్లర్ల పనైపోయింది..
- తరిమికొడతానని హెచ్చరిక
- జగన్ సేవలో మునిగితే వాలంటీర్లు జైలుకే..
- ప్రజాసేవ చేసే వాలంటీర్లను వ్యతిరేకించం
- జాబు రావాలంటే.. బాబే రావాలి
- జీడీ నెల్లూరు రా... కదలిరా సభలో చంద్రబాబు

జీడీ నెల్లూరు: పులివెందులలోనే జగన్ ఫ్యూజ్ కాలి పోయింది.. వైసీపీనుంచి పోటీకి అభ్యర్థులే దొరకడం లేదు.. దిక్కులేని స్థితిలోవున్న వైసీపీ కుప్పంలో వేలు పెట్టగలదా అని తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమి ప్రభంజనానికి ఫ్యాన్ రెక్కలు ముక్కలవటం ఖాయమన్నారు. మంగళవారం చిత్తూరు జిల్లా జీడీ నెల్లూరులో నిర్వహించిన రా కదలిరా సభ జన ప్రభంజనమైంది. పోటెత్తిన జనాన్ని ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగం ఉద్వేగంగానూ సాగింది. 'చిత్తురు జిల్లాలో మీ మధ్యే పెరిగా. రాజకీయాల్లో ఎవరికీ దక్కని గౌరవం మీవల్ల నాకు దక్కింది. అక్కడినుంచే హెచ్చరిస్తున్నా. ఎర్రచందనం స్మగ్లర్లు, అవినీతిపరుల బాగోతం ఇక రెండు నెలలే. తరువాత ఆలోచించుకోడానికి కూడా మీకు అవకాశ ముండదు' అంటూ అక్రమార్కులను హెచ్చరించారు. 'నా చిన్నతనంలో గ్రామాల్లో కరెంట్ ఉండేది కాదు. ఒక ముఖ్యమంత్రిగా విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చా. సోలార్, గాలితో నేడు విద్యుదుత్పత్తి అవుతోంది. డ్రైవర్ లెస్ కార్లొచ్చాయి. సంస్కరణలతోనే సంపద సృష్టి సాధ్యం. అలా పెరిగిన సంపద పేదలకందాలి. పేదరికం లేని సమాజం చూడాలన్నదే నా జీవిత లక్ష్యం. అది నెరవేరాలంటే రాష్ట్రానికి పట్టిన శనిగ్రహాన్ని తరిమికొట్టాలి. ప్రజలు -రాతియుగం వైపు పోకుండా స్వర్ణయుగం వైపు రమ్మంటున్న పిలుపే -రా..కదలిరా' అన్నారు.

**జగన్‌ని నమ్ముకున్న వాలంటీర్లు జైలుకే..**

'ఓటమి అన్న మానసిక రోగంతో జగన్‌రెడ్డి బాధపడుతున్నారు. అవినీతి సొమ్ముతో సిద్ధం కటౌట్లు పెట్టాడు. కానీ జగన్‌ని ఓడించి ఇంటికి పంపేందుకు జనమే సిద్ధంగా ఉన్నారన్న విషయాన్ని గ్రహించలేక పోతున్నాడు. సిద్ధం కటౌట్ చూసినప్పుడు ఉపాధిలేక వలసలు, పెరిగిన ధరలు, బడుగు బలహీనవర్గాలపై దాడులతోపాటు ప్రభుత్వం మిమ్మల్ని పెట్టిన ఇబ్బందులన్నీ గుర్తుకు రావాలి. ఇతను మాకు వద్దని ఛీ కొట్టాలి. ఎన్నికల్లో మీరు బటన్ నొక్కితే జగన్ రెడ్డి మైండ్ బ్లాంక్ అవ్వాలి. దానికి మీరు సిద్ధమా?' అంటూ చంద్రబాబు జనాన్ని ప్రశ్నించారు. మేం సిద్ధం అంటూ జనంలోంచి పెద్దఎత్తున సమాధానం వచ్చింది. వాలంటీర్ వ్యవస్థను జగన్ పార్టీకి వాడుకుంటున్న ఉదంతంపై మాట్లాడుతూ -'జగన్‌ని నమ్ముకుంటే వాలంటీర్లు జైలుకెళ్లక తప్పదు. టీడీపీ వస్తే వాలంటీర్లను తొలగిస్తామని జగన్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రజాసేవ చేసే వాలంటీర్లను వ్యతిరేకించం. కానీ వైసీపీకి సేవ చేసేవారిని వదలిపెట్టం. వాలంటీర్లతో జగన్ తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు. జగన్‌వల్ల రాష్ట్రం ఎలా నష్టపోయిందో ప్రతి ఇంటికి వెళ్లి మీరే వివరించాలి' అని చంద్రబాబు సూచించారు. మీరే నాకు స్టార్ క్యాంపెనయిర్లు, జగన్ మార్క్ అంటూ జగన్ వ్యవస్థలను వాడుకునే కొత్త ప్రచారం మెదలుపెట్టాడని ఎద్దేవా చేశారు. 'టీడీపీ హయాంలో రూ.200 కరెంట్ బిల్లు వస్తే నేడు రూ.1000 వస్తోంది. ఇదీ జగన్ మార్క్. టీడీపీ 5 ఏళ్లలో ఒక్కసారీ కరెంట్ ఛార్జీలు పెంచకుండా నాణ్యమైన కరెంట్ ఇచ్చింది. 9సార్లు కరెంట్ ఛార్జీలు పెంచి జగన్ రెడ్డి ప్రజలపై రూ.64 వేల కోట్ల భారం మోపారు అంటూ దుయ్యబట్టారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక కరెంట్ ఛార్జీలు పెంచకుండా నాణ్యమైన విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చారు. రూ.60 ఉన్న మద్యం బాటిల్‌ను జగన్ రూ.200లకు పెంచాడని, నాసిరకం బ్రాండ్లతో 30 లక్షల మందికి ఆరోగ్యం పాడైతే, 30 వేలమంది చనిపోయినా జగన్ రెడ్డికి ధనదాహం తీరలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చాక ఇలాంటి సమస్యలకు చెక్ పెడతామన్నారు. టీడీపీ హయాంలో రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులతో 6 లక్షలమందికి ఉద్యోగాలిచ్చామని, 11 డీఎస్సీలు నిర్వహించి లక్షా 50వేలమందికి టీచర్ ఉద్యోగాలిచ్చామని గుర్తు చేస్తూ.. జాబు రావాలంటే మళ్లీ బాబు రావాలని పిలుపునిచ్చారు.

నాడు ఉచితంగా ఇచ్చిన ఇసుక నేడు కిలోల లెక్కన కొనాల్సి వస్తోందని బాబు ఎద్దేవా చేశారు. 'నేడు ట్రాక్టర్ ఇసుక రూ.5వేలు. డబ్బంతా ఎవరికి వెళ్తోంది? ఇసుక దొంగలు ఖబడ్దార్ జాగ్రత్త' అని హెచ్చరించారు. ఒక్క గ్రామంలో కూడా చిన్న డ్రైనేజీ కట్టలేకపోవటం జగన్ మార్క్ పాలనైతే -టీడీపీ హయాంలో 25 వేల కి.మీ సీసీ రోడ్లు వేశాం. ఇది నా మార్క్ పాలన అని చంద్రబాబు చెప్పుకున్నారు. నేడు ఎక్కడైనా రోడ్లు బాగున్నాయా? అని ప్రభుత్వాన్ని నిలదీస్తూ.. అన్ని రోడ్లు గుంతలు పెట్టడమే జగన్ మార్క్ అని ఎద్దేవా చేశారు.

**ఏడాదికి మూడు సిలిండర్లు ఫ్రీ**

ఆడబిడ్డలను అన్ని విధాల అభివృద్ధి చేసిన పార్టీ టీడీపీది అన్న చంద్రబాబు, ఆడబిడ్డ నిధి కింద ఇంట్లో ఎంతమంది మహిళలున్నా నెలకు రూ.1500 ఇస్తామన్నారు. తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలున్నా... ఆంక్షలు లేకుండా మోసం చేయకుండా అందరికీ రూ.15 వేలు ఇస్తానని. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తానన్నారు. నిత్యవసరాల ధరలు తగ్గిస్తానని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని. రైతుకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తామని. సబ్సిడీకి పనిముట్లు, వ్యవసాయ పరికరాలు అందిస్తామని హామీ ఇచ్చారు. వ్యవసాయాన్ని ఆధునీకరించి రైతుల్ని అన్ని విధాల ఆదుకుంటామన్నారు. బీసీలకు రక్షణ చట్టం తెస్తానని, ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరందిస్తానని హామీ ఇచ్చారు. ఇంటింటి కుళాయి కోసం కేంద్రమిచ్చిన రూ.30 వేల కోట్లను ఉపయోగించుకోలేని అసమర్ధ ప్రభుత్వం వైసీపీ అని దుయ్యబట్టారు. తిరుమలను అపవిత్రం చేస్తున్నారని, భక్తులకు నాణ్యమైన ఫలహారం అందించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటేశ్వరస్వామిని రాజకీయ పైరవీలకు వాడుకుంటున్న వైసీపీ పాపాలను, పాపులను పైనుంచి చూస్తున్నాడని, తప్పు చేసిన వారిని తప్పక శిక్షిస్తాడని హెచ్చరించారు.

# ఏదీ జగన్ మార్క్?

- దళితుల ఊచకోత కోయడమా?
- రాష్ట్రాన్ని దివాళా తీయించడమా?
- నెల జీతాలు ఇవ్వలేకపోవటమా?
- అన్ని వర్గాలకు అన్యాయం చేశారు..
- దళితులను స్పీకర్లు చేసిన ఘనత మాది
- జీడీ నెల్లూరులో చంద్రబాబు ఉద్ఘాటన
- డేటా చోరీపై సీబీఐ విచారణకు డిమాండ్



జీడీ నెల్లూరు: రాష్ట్రాన్ని విధ్వంసం చేయడం, దళితుల్ని ఊచకోతకు గురిచేయడమే జగన్ మార్క్ పాలనా? అంటూ తెలుగుదేశం అధినేత చంద్రబాబు సూటిగా ప్రశ్నించారు. మంగళవారం చిత్తూరు జిల్లా జీడీ నెల్లూరులో నిర్వహించిన రా కదలిరా సభలో ఉద్వేగంగా మాట్లాడుతూ - దళితుల్ని చంపి డోర్ డెలివరి చేయటమే జగన్ మార్క్ పాలనైతే... దళితులను లోక్ సభ స్పీకర్ చేయటం టీడీపీ మార్క్ పాలన అన్నారు. ప్రతి నెలా సక్రమంగా జీతాలివ్వలేకపోవటం జగన్ మార్క్ పాలనైతే, 43 శాతం పిట్‌మెంట్ ఇవ్వటం టీడీపీ మార్క్‌పాలన అన్నారు. అన్ని వర్గాలకు అన్యా యం చేయటమే జగన్ మార్క్ పాలనైతే, అన్ని వర్గాలకు మేలు చేయటం టీడీపీ మార్క్ పాలన అంటూ -ప్రభు త్వాలు ప్రజల జీవితాల్లో వెలుగు తీసుకురావాలి, కానీ నేడు పాలకులే సమస్యగా మారారు. ప్రభుత్వమే ప్రజల పట్ల శాపమైందని విచారం వ్యక్తంచేశారు. జగన్ హామీలను ఎండగడుతూ మద్యనిషేధం చేస్తేనే ఓట్లడగడుతానన్నాడు చేశాడా? మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి రూ.25వేల కోట్ల అప్పులు తెచ్చారు అని విమర్శించారు. ఆడబిడ్డలు జగన్‌కి ఓటేసే పరిస్థితి లేదు. తాను అర్జునుడినంటూ జగన్ ఊకదంపుడు ఉపన్యాసాలిస్తున్నాడు. ఆయన అర్జునుడు కాదు భస్మాసురుడు. వచ్చే ఎన్నికల్లో ఓటు ద్వారా భస్మాసురుడికి బుద్ధి చెప్పాలి అన్నారు. నవరత్నాల ద్వారా ఎవరి జీవితాల్లోనైనా మార్పు వచ్చిందా?, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అన్నాడు, ఐదేళ్లయింది, ఎన్ని జ్యాబ్ క్యాలెండర్లు ఇచ్చాడు, ఎంతమందికి ఉద్యోగాలిచ్చారు? అని ప్రశ్నించారు. టీడీపీ అధికారంలోకి రాగానే 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు, ప్రతి నెలా రూ. 3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. చిత్తూరు జిల్లాలో టీసీఎల్, హీరో, సెల్ కాన్, కార్బన్, డిక్సన్‌వంటి వందలాది కంపెనీలు తెచ్చిన ఘనత టీడీపీదే. అన్ని కంపెనీలు తెస్తే... జగన్ రెడ్డి టెర్రరిజంతో పరిశ్రమలు పారిపోయాయి. అమర్ రాజా బ్యాటరీస్‌ని చిత్తురు జిల్లా నుంచి తరిమేశారు. వైసీపీ వేధింపులు తట్టుకోలేక గుంటూరు ఎంపీ రాజకీయాల నుంచి తప్పుకున్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి మనకు అవసరమా? అని ప్రశ్నించారు. యువత 60 రోజులు సైకిలెక్కి టీడీపీ-జనసేన జెండా పట్టుకుని ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. మీ భవిష్యత్తును బంగారు భవిష్యత్ చేసే బాధ్యత నాది అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

**సీఈసీ డేటా చోరీపై సీబీఐ విచారణ**

ఐప్యాక్ ద్వారా ప్రజల ఓట్లు తొలగిస్తున్నారు. తిరుపతి ఈసీ కార్యాలయంలో డేటా చోరీ చేశారు. దీనిపై సీబీఐ విచారణ జరిపి నిందితుల్ని శిక్షించాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. ఎర్రచందనం స్మగ్లర్‌కి చిత్తురు జిల్లాలో ఎమ్మెల్యే సీటిచ్చారని అంటూ, అన్నమయ్య జిల్లా కేవీపల్లి మండలంలో కానిస్టేబుల్‌ని ఎర్రచందనం మాఫియా కారుతో గుద్ది చంపిన సంఘటన గుర్తు చేశారు. పోలీసులకే రక్షణ కల్పించలేని వ్యవస్థ ఎందుకు? అని ప్రశ్నించారు. టీడీపీ ఐదేళ్లలో ఒక్క ఎర్రచందనం దుంగ స్మగ్లింగ్ కాకుండా కాపాడిందన్నారు. నేడు మళ్లీ ఎర్రచందనం దొంగలు పడ్డారని, తమిళనాడు నుంచి తెస్తున్న రూ.50 కోట్లు దొంగలు ఎత్తుకెళ్లిపోతే దానిపై పోలీసు కంప్లైంట్ ఇస్తే అసలు విషయాలు బయటకొస్తాయన్న భయంతో తేలుకుట్టినా దొంగల్లా ఉండిపోయారు. తిరుపతిలో టీడీఆర్ బాండ్లలో అక్రమాలకు పాల్పడ్డారు. వైసీపీ పాలనలో ప్రతి స్కీమ్.. ఓ స్కామ్ అని చంద్రబాబు దుయ్యబట్టారు.

## నేడు ఢిల్లీకి చంద్రబాబు

అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు ఢిల్లీ పర్యటన ఖరారైంది. బుధవారం రాత్రి అమరావతి నుంచి ఢిల్లీ వెళ్లనున్న ఆయన కేంద్ర పెద్దలతో విడివిడిగా సమావేశం కానున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం చంద్రబాబు ఢిల్లీ పర్యటన అంశం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. రానున్న ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తున్న టీడీపీ, జనసేన మధ్య సీట్ల సర్దుబాటుపై ఇప్పటికే చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు మూడు సార్లు సమావేశమై ఒక అవగాహన వచ్చారు. ఏ పార్టీకి ఎన్ని సీట్లు, పోటీ చేసే అభ్యర్థుల జాబితా మాత్రం ఇంకా వెల్లడించలేదు. మరో పక్క జనసేన ఇప్పటికీ బీజేపీ నాయకత్వంలోని ఎన్‌డీఏలో భాగస్వామిగానే కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో చంద్రబాబు ఢిల్లీ పర్యటన అన్ని వర్గాల్లోనూ ఆసక్తి రేపుతోంది.

# మీ కథలు తేలుస్తా

- వైసీపీ అక్రమార్కులకు చంద్రబాబు హెచ్చరిక
- చిత్తూరు జిల్లాను పెద్దిరెడ్డి దోచేశాడు..
- ఎమ్మెల్యేలే దందా సాగిస్తున్నారు...
- దళితులపై వైసీపీది కపట ప్రేమ..
- పులివెందుల పంచాయితీ రోడ్డెక్కింది జగన్ బాగోతం బహిర్గతమైంది..
- బాబాయ్ చంపుకుని.. నన్ను నిందిస్తారా..
- పాపాత్ములను ప్రజలు క్షమించరని వ్యాఖ్య









జీడీ నెల్లూరు: చిత్తూరు జిల్లాలో పాపాల పెద్దిరెడ్డి అరాచకాలు పరాకాష్టకు చేరాయి. ఇసుక, మద్యం, గనులు, గ్రానైట్ అన్నీ దోచేశారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, గుత్తేదారులు, స్మగ్లర్లంతా వైసీపీ నేతలే. పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారు. అక్రమాలన్నీ గుర్తుంచుకుంటా. అంగళ్లలో చేయనితప్పుకు 600మంది కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టారు? ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడిన ఎవ్వరినీ వదలను. నీ కథ తేలుస్తా' అని తెలుగుదేశం అధినేత చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లాను పెద్దిరెడ్డి దోచుకుతిన్నాడని దుయ్యబట్టారు.

'పులివెందుల పంచాయితీ నేడు బయటకొచ్చింది. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని రూ.42 వేల కోట్లు దోచుకున్న వ్యక్తి జగన్ రెడ్డి. చనిపోయిన తండ్రిపైనే కేసు పెట్టాలని జగన్ అఫిడవిట్ వేశారు. తాను జైలులో ఉన్నపుడు చెల్లి చేత పాదయాత్ర చేయించి, అధికారంలోకి వచ్చాక గెంటేశారు. బాబాయిని చంపిన వ్యక్తి రోడ్లమీద తిరుగుతున్నాడు. కోడికత్తి శీను మాత్రం ఐదేళ్లనుంచి జైల్లో మగ్గుతున్నాడు. అలాంటి వ్యక్తి నిస్సిగ్గుగా ఎన్నికల ప్రచారాలకు వస్తున్నా'డంటూ చంద్రబాబు దుయ్యబట్టారు.

జగన్ కుటుంబ కలహాలను రాష్ట్ర సమస్యగా చూపించే ప్రయత్నం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. 'నేడు కలహాలతో జగన్ కుటుంబం రోడ్డెక్కే పరిస్థితికి వచ్చింది. ఆస్తుల పంపకం సరిగా జరగలేదని చెల్లి తిరగబడింది. అంతఃపుర రహస్యాలు వారే చెబుతున్నారు. కుటుంబ సభ్యులతో ఢిల్లీకి రాయభారం నడిపి సోనియా గాంధీ కాళ్లు పట్టుకుని బెయిల్ తెచ్చుకున్నాడు. కుటుంబ గొడవలను రాష్ట్ర వ్యవహారంగా మార్చారు. మీ బాబాయ్‌ను మీరే చంపుకుని నాపై అపవాదు వేశారు. నాపై అపవాదులు వేసి నిరూపణలో విఫలమయ్యారు. ఏ తప్పు చేయని పార్టీ టీడీపీది. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారు' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్రపంచంలో తెలుగుజాతిని నెం.1 గా ఉండాలన్నదే తన ఆశయమని చెబుతూ, పేదరికం లేని సమాజాన్ని చూడాలన్నది ఎన్టీఆర్ ఆశయమంటూ.. వీటికోసం చివరి రక్తపు బొట్టు వరకు పనిచేస్తానన్నారు. 'రైతు కుటుంబంలో పుట్టిన నాకు రైతుల కష్టాలు తెలుసు. ఉమ్మడి ముఖ్యమంత్రిగా బయోటెక్నాలజీకి ప్రాధాన్యత ఇచ్చా. నేడు మీమధ్యనున్న టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ థామస్ బయోటెక్నాలజీ చదివి, 100 దేశాలు తిరిగి టెస్ట్‌ట్యూబ్ పై పరిశోధనలు చేసి నిపుణుడిగా తయారయ్యాడు. అందుకే పిలిచి ఇన్చార్జి బాధ్యతలు అప్పగించానన్నారు. జగన్‌ను దళిత ద్రోహిగా అభివర్ణిస్తూ.. ఎస్సీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశాడని దుయ్యబట్టారు. ఎస్సీలకు సంబంధించిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేశారని, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు నిర్వీర్యం చేశారన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నిలిపివేయడం దుర్మార్గమన్నారు. తాను కులాంతర వివాహాల్ని ప్రోత్సహించానని, కానీ జగన్‌రెడ్డి ఇవన్నీ రద్దు చేసి దళితులకు అన్యాయం చేశాడన్నారు. నాలుగేళ్లలో దళితులపై ఆరు వేల కేసులు పెట్టారని, వైసీపీ పాలనలో 188 మంది దళితులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. లిక్కర్ మాఫియాను ప్రశ్నించిన ఓంప్రకాష్ పుంగనూరులో శవమై తేలాడని, జడ్జి రామకృష్ణను వైసీపీ వేధింపులకు గురి చేసిందన్నారు. 'పూతలపట్టు ఎమ్మెల్యేకు సీటివ్వలేదు. పాపాల పెద్దిరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిల అవినీతి జగన్‌కి కనిపించటం లేదా? సత్యవేడు నియోజకవర్గంలో రోజుకు 200 టిప్పర్ల ఇసుక తమిళనాడుకు పాపాల పెద్దిరెడ్డి తరలిస్తున్నారని ఆ నియోజకవర్గ ఎమ్మెల్యేనే చెప్పాడు. చివరకు పెత్తందారీ వ్యవస్థను భరించలేక వైసీపీకి బైబై చెప్పాడు. వైసీపీకి అభ్యర్థులు లేరు' అన్నారు. ఆవులపల్లి రిజర్వాయర్ పనుల కోసం రూ.600 కోట్లు అడ్వాన్స్ తీసుకుని ప్రభుత్వానికి పంగనామాలు పెట్టారని, అయ్యప్ప లేఅవుట్‌లో పోయిన డబ్బులపై నోరు మెదపని దొంగలని దుయ్యబట్టారు. స్కూటర్‌లో తిరిగే పెద్దిరెడ్డికి రూ.35 వేల కోట్లు ఎలా వచ్చాయని వైసీపీ ఎమ్మెల్యేనే ప్రశ్నించాడు, దీనికి సమాధానం చెప్పే ధైర్యం పెద్దిరెడ్డికి ఉందా? అని నిలదీశారు. నగరిలో మంత్రి రోజా.. మహిళల భద్రత గాలికొదిలి పొరుగు రాష్ట్రాల్లో చిందుల చేస్తోంది. మున్సిపల్ వైస్‌చైర్మన్ ఇస్తామని దళిత మహిళ వద్ద రూ.70 లక్షలు వసూలు చేశారు. నగరికి నలుగురు ఎమ్మెల్యేలు ఉండి వాటాలేసుకుని దోచుకుంటున్నారు అని దుయ్యబట్టారు. దొంగ ఓట్లకు బ్రాండ్ అంబాసిడర్ అయిన చెవిరెడ్డి, ఒంగోలు ఎంపీ అభ్యర్థా? అని చంద్రబాబు ప్రశ్నించారు. వైసీపీ ఎమ్మెల్యేల దందాను ఎత్తిచూపుతూ -స్వర్ణముఖి నదిలో రోజుకు వందల ట్రక్కుల ఇసుక దోచుకుంటున్నారు. పలమనేరు ఎమ్మెల్యే గ్రానైట్‌లో ఎక్కడికక్కడ దోచేస్తున్నాడు. జనార్థన్‌నాయుడు అనే వ్యక్తికి చెందిన గ్రానైట్ లాక్కుని కరెంట్ బిల్లులు కూడా కట్టడం లేదు. పూతలపట్టు ఎమ్మెల్యే పెత్తందార్ల కాళ్ల కింద నలిగిపోయాడు. ఇక ఇసుక మాఫియా అంతా చిత్తూరు ఎమ్మెల్యేదే. కార్పొరేషన్‌లో అవినీతి లేకుండా ఏమీ జరగదు. ఇప్పుడు ఎర్రచందనం స్మగ్లర్‌కి సీటిచ్చారు. ఇలాంటి స్మగ్లర్‌ని మీరు గెలిపిస్తారా?' అని ప్రజలను అడిగారు. 'పులివెందులోనే జగన్ ఫ్యూజ్ కాలిపోయింది. పుంగనూరులో ఇంకు మారిపోయింది. మీరు గెలిచే పరిస్థితి లేదు. టీడీపీ -జనసేన గాలి ఉధృతంగా వీస్తోంది. ఈ ప్రభంజనానికి వైసీపీ ఫ్యాన్ రెక్కలు విరిగిపోవటం ఖాయం' అని చంద్రబాబునాయుడు ఉద్వేగంగా మాట్లాడారు.

## చిత్తూరు జిల్లాకు హామీలిస్తున్నా...

*చిత్తూరు జిల్లాకు హామీలిస్తూ -హంద్రీ నీవా పూర్తి చేస్తానని చంద్రబాబు ప్రామిస్ చేశారు. కృష్ణాపురం రిజర్వాయర్‌కి నీరిస్తామని, ఎన్టీఆర్ జలాయాశయం ద్వారా కరువు లేకుండా చేస్తామని, సోమశిల స్వర్ణముఖి లింక్ కెనాల్ ద్వారా నగరికి నీళ్లు తెస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో ప్రతి చెరువుకీ నీళ్లిచ్చే బాధ్యత తీసుకుంటానన్నారు. పలమనేరులో నిలిపేసిన టమోటా, మామిడి మార్కెట్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. కైగల్ రిజర్వాయర్ నిర్మిస్తామని, నిండ్రలో మూతపడిన షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. నగరిలో చేనేత కార్మికుల్ని ఆదుకుంటామని, పొలాల్లో రైతులకు సోలార్ పంపు సెంట్లు ఏర్పాటు చేసి అదనపు ఆదాయం సంపాదించేలా ప్రణాళిక రూపొందిస్తామని" చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు.*



## కానిస్టేబుల్‌ను వాహనంతో ఢీకొట్టి చంపిన ఎర్ర చందనం స్మగ్లర్లు



పీలేరు: ఏపీలో ఎర్రచందనం స్మగ్లర్ల దారుణాలు పెరిగి పోతున్నాయి. అడ్డు వచ్చిన వారిని అంతం చేయదానికి కూడా వారు వెనుకాడటం లేదు. తాజాగా అన్నమయ్య జిల్లా కేవీపల్లి మండలం చీనెపల్లె వద్ద ఎర్రచందనం స్మగ్లింగ్ జరుగుతోం దనే సమాచారం రావటంతో సోమవారం రాత్రి టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సుండుపల్లి సరిహద్దులో ఉన్న గొల్లపల్లి చెరువు వద్ద కాపుకాశారు. ఈ సమయంలో ఎర్రచందనం తరలిస్తున్న వాహనం ఆ మార్గంలో వచ్చింది. వాహనాన్ని ఆపేందుకు కానిస్టేబుల్ గణేశ్ ప్రయత్నించాడు. పోలీసుల నుంచి తప్పించుకునే క్రమంలో స్మగ్లర్లు ఆయనను వాహనంతో ఢీకొట్టి, పరారయ్యారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ కానిస్టేబుల్ గణేశ్‌ను పీలేరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ప్రాణాలు కోల్పోయాడు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు గాలింపు చేపట్టి వాహనంతో పాటు, ఇద్దరు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నారు.

### స్మగ్లర్లను జగన్ చేరదీస్తుంటే..

# పోలీసులనే చంపేస్తున్నారు

- స్మగ్లర్లకు అసెంబ్లీ టిక్కెట్లు ఇచ్చే జగన్ ప్రభుత్వంలో పోలీసులకూ భద్రత లేదు
- ఎర్ర చందనం దొంగల దాడిలో పోలీసులు చనిపోవడం బాధాకరం
- వైసీపీ నేతల స్మగ్లింగ్‌కు అడ్డురాకుండా టాస్క్‌ఫోర్స్‌ను నిర్వీర్యం చేశారు
- వ్యవస్థలు గాడి తప్పితే అందరూ బాధితులే
- కానిస్టేబుల్ హత్యపై చంద్రబాబు ఆగ్రహం



అమరావతి: స్మగ్లర్లకు టిక్కెట్లు ఇచ్చే జగన్ ప్రభుత్వంలో పోలీసులకూ భద్రత లేదని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు విమర్శించారు. అన్నమయ్య జిల్లాలో ఎర్ర చందనం దొంగల చేతిలో పోలీసు కానిస్టేబుల్ చనిపోవడం బాధాకరన్నారు. అన్నమయ్య జిల్లా కేవీ పల్లి మండలంలో కూంబింగ్ నిర్వహిస్తున్న టాస్క్ ఫోర్స్ పోలీసులపై ఎర్రచందనం స్మగ్లర్లు దాడులకు పాల్పడ్డారు.. ఎర్ర చందనం తరలిస్తున్న వాహనాన్ని ఆపే ప్రయత్నం చేసిన పోలీసులను స్మగ్లర్లు తమ వాహనంతో ఢీకొట్టారు. ఈ క్రమంలో వారిని అడ్డుకోబోయిన 14వ బెటాలియన్ కానిస్టేబుల్ గణేష్ మృతి చెందడం బాధాకరం అని ఒక ప్రకటనలో చంద్రబాబు పేర్కొన్నారు. స్మగ్లర్లకు టిక్కెట్లు ఇచ్చే సంస్కృతి ఉన్న పార్టీ అధికారంలో ఉంటే... వ్యవస్థలు ఎలా మనగలుగుతాయన్నారు. స్మగ్లర్లు, గూండాలకు సీఎం ప్రాధాన్యమి స్తుంటే వాళ్లు పోలీసులను ఏం లెక్క చేస్తారని ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఎర్రచందనం దొంగలపై నాడు కఠినంగా వ్యవహరించామన్నారు. ఎర్రచందనం వైపు స్మగ్లర్లు చూడాలంటేనే భయపడే పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. నాడు స్మగ్లింగ్‌ను అరికట్టడం కోసం పటిష్టంగా పనిచేసిన టాస్క్ ఫోర్స్‌ను ఈ ప్రభుత్వం ఉద్దేశ్య పూర్వకంగా నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. వ్యవస్థలు గాడి తప్పినప్పుడు అందులో అందరూ బాధితులే అవు తారని... ఇప్పుడు గణేష్ మృతికి ఈఅధికారులు,ప్రభుత్వం ఏం సమాధానం చెపుతుందని ప్రశ్నించారు. పోలీసులపై ఎర్ర చందనం దొంగలు దాడులు చేయడం, ప్రాణాలు తీయడం రాష్ట్రంలో దారుణ పరిస్థితులకు అద్దం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విధినిర్వహణలో ప్రాణాలు కోల్పో యిన గణేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని... ఎర్ర చందనం స్మగ్లర్లపై ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోవాలని చంద్రబాబునాయుడు డిమాండ్ చేశారు.



# ఇంత బరితెగింపా?

- పోలీసులపై దాడి చేసి చంపేస్తున్న ఎర్రచందనం స్మగ్లర్లు
- మాఫియా అవతారం ఎత్తిన వైసీపీ
- జగన్ పాలన ఎర్రచందనం స్మగ్లర్లకు స్వర్ణయుగం
- కానిస్టేబుల్ హత్యపై తీవ్రంగా స్పందించిన లోకేష్

అమరావతి: జగన్ పాలన ఎర్రచందనం స్మగ్లర్ల పాలిట స్వర్ణయుగమైందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పుంగనూరు వీరప్పన్ పెద్దిరెడ్డి, అంతర్జాతీయ స్మగ్లర్ కొల్లం గంగిరెడ్డి ప్లానింగ్‌తో వైకాపా ఎర్రచందనం మాఫియా అవతారం ఎత్తిందని విమర్శించారు. ఎర్రచందనం స్మగ్లర్లను పార్టీ అభ్యర్థులుగా ప్రకటించిన జగన్.. స్మగ్లింగ్‌కి గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేశాడు. అడ్డొచ్చిన పోలీసుల్ని వైకాపా ఎర్రచందనం మాఫియా చంపేస్తుంది. అన్నమయ్య జిల్లా కేవీ పల్లి మండలంలో కూంబింగ్ నిర్వహిస్తున్న టాస్క్ ఫోర్స్ పోలీసులపై మెరుపుదాడులకు పాల్పడి కానిస్టేబుల్ గణేష్‌ని చంపేయటం రాష్ట్రంలో వైకాపా ఎర్రచందనం మాఫియా దారుణాలకు పరాకాష్ఠ. టాస్క్‌ఫోర్స్ పోలీసు వాహనాలనే ఢీకొట్టి కానిస్టేబుల్‌ని చంపేశారంటే.. సర్కార్ పెద్దల అండ దండలతో ఎంతగా బరితెగించారో అర్థం చేసుకోవచ్చు. విధి నిర్వహణలో పాలకుల మాఫియాకి బలైన కానిస్టేబుల్ గణేష్‌కి నివాళులు. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. గణేష్ కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి. గణేష్‌ని అత్యంత కిరాతకంగా చంపేసిన ఎర్ర చందనం మాఫియాని కఠినంగా శిక్షించాలని ఒక ప్రకటనలో లోకేష్ డిమాండ్ చేశారు.

# అన్నదానం.. మహాదానం

- అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్లు తెరిపిస్తాం
- వైసీపీ ప్రభుత్వం పేదల పొట్ట కొట్టింది
- రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు నడుపుతున్న ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు
- రేవేంద్రపాడు అన్న క్యాంటీన్ ప్రారంభం సందర్భంగా భువనేశ్వరి వ్యాఖ్యలు



మంగళగిరి: అన్నదానం.. మహాదానమని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరి అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా పేదల ఆకలి తీర్చే అన్న కాంటీన్లు తిరిగి తెరిపిస్తామన్నారు. మంగళగిరి నియోజకవర్గం, రేవేంద్రపాడు గ్రామంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో, తెలుగుయువత నాయకుడు కాసర్ల జస్వంత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్‌ను నిజం గెలవాలి పర్యటన సందర్భంగా గ్రామానికి వచ్చిన మంగళవారం భువనేశ్వరి ప్రారంభించారు. క్యాంటీన్ ఏర్పాటుచేసిన జస్వంత్‌ను, నిర్వాహకులను భువనేశ్వరి అభినందించారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ పేదవారి ఆకలి తీర్చడానికి స్వర్గీయ నందమూరి తారకరామారావు రూ.2కే కేజీ బియ్యం పథకాన్ని తీసుకొచ్చారన్నారు. సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లుగా భావించిన ఎన్టీఆర్ గుర్తుగా టీడీపీ అధినేత చంద్రబాబు 2018లో అన్న క్యాంటీన్లను ప్రారంభించారన్నారు. ఒక్క ఏడాదిలోనే రాష్ట్రవ్యాప్తంగా 368 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారు. పేదవాళ్లు కేవలం రూ.5తో తమఆకలి తీర్చుకోవడానికి అన్న క్యాంటీన్లు ఎంతో ఉపకరించాయి. ఒక్కో క్యాంటీన్లో రోజుకు వెయ్యి మంది భోజనం చేసేవారు. రాష్ట్రవ్యాప్తంగా 2.25లక్షల మంది భోజనం చేసేవారు. అన్నదానం.. మహాదానం అనేది చంద్రబాబు, తెలుగుదేశంపార్టీ ఉద్దేశం. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్న క్యాంటీన్లను అడ్డగోలుగా మూసేసి పేదవాళ్ల పొట్ట కొట్టింది. నేటికీ రాష్ట్రంలో 140 అన్న క్యాంటీన్లను టీడీపీ కార్యకర్తలు, నాయకులు, స్వచ్ఛంద సంస్థలు నడుపుతూ పేదల ఆకలి తీరుస్తున్నారు. అన్న దాతలందరికీ నా కృతజ్ఞతలు. జగన్ ప్రభుత్వం అన్న క్యాంటీన్లను మూసేసే నాటికి రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లలో 7.25 కోట్ల మంది ప్రజలు భోజనం చేశారు. కుప్పంలో చంద్రబాబు, మంగళగిరిలో లోకేష్ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తుంటే వైసీపీ ప్రభుత్వం అడ్డుపడింది. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎక్కడా తగ్గకుండా పేదల ఆకలి తీరుస్తున్నారు. 2024లో అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్లు తెరిపించేందుకు చంద్రబాబు సిద్ధంగా ఉన్నారని భువనేశ్వరి చెప్పారు.







# అండగా ఉంటాం.. ధైర్యంగా ఉండండి

◆ కార్యకర్తల కుటుంబాలకు భువనమ్మ భరోసా ◆ ఘనస్వాగతం పలికిన మంగళగిరి ప్రజలు ◆ అడుగడుగునా హారతులు, నీరాజనాలు



మంగళగిరి: తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక మనస్తాపంతో మృతిచెందిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను ఆయన సతీమణి భువనేశ్వరి మంగళవారం పరామర్శించారు. గుంటూరు పార్లమెంటు నియోజకవర్గంలో నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా భువనేశ్వరి మంగళగిరి నియోజకవర్గంలో పర్యటించారు. ఏడుగురు కార్యకర్తల కుటుంబాలను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. మంగళవారం ఉదయం గన్నవరం విమానాశ్రయానికి వచ్చిన భువనమ్మకు కృష్ణాజిల్లా పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గంలో మంగళగిరి నియోజకవర్గం, మండల కేంద్రమైన దుగ్గిరాల గ్రామానికి చేరుకున్నారు. పార్టీ కార్యకర్త కన్నెగంటి మోహనరావు(71) కుటుంబాన్ని భువనమ్మ పరామర్శించారు. మోహనరావు గత ఏడాది సెప్టెంబర్ 12న గుండెపోటుతో మృతిచెందారు. మోహనరావు కుమారుడు కన్నెగంటి నాగేశ్వరరావు, కోడలు ప్రవంతి, కుటుంబ సభ్యులను భువనమ్మ ఓదార్చారు. మోహనరావు కుటుంబానికి రూ.3లక్షలు ఆర్థికసాయం అందించారు. అనంతరం దుగ్గిరాల మండలం, శృంగారపురం గ్రామంలో పార్టీ కార్యకర్త శృంగారపాటి శౌరి(70) కుటుంబాన్ని పరామర్శించారు. స్వామి గుండెపోటుతో గత ఏడాది సెప్టెంబర్ 18న మృతిచెందారు. శౌరి భార్య మరియమ్మ, కుమారుడు శివనాగేశ్వరరావు, కుమార్తె మేరి, ఇతర కుటుంబ సభ్యులను భువనమ్మ పరామర్శించి, ఓదార్చారు. శౌరి కుటుంబానికి రూ.3లక్షలు ఆర్థికసాయం అందించారు. అనంతరం మంగళగిరి రూరల్ మండలం, చినకాకాని గ్రామంలో పార్టీ కార్యకర్త అనుమోలు బసవరాజు(55) కుటుంబాన్ని పరామర్శించారు. బసవరాజు గుండెపోటుతో గత ఏడాది సెప్టెంబర్ 10న మృతిచెందారు. బసవరాజు భార్య పుణ్యవతి, కుమారుడు శ్రీనివాసరావు, కోడలు అరుణకుమారి, కుమార్తె నాగలక్ష్మిలను భువనమ్మ పరామర్శించి, ఓదార్చారు. బసవరాజు కుటుంబానికి రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం అందించారు. అనంతరం తాడేపల్లి మండలం, తాడేపల్లి పట్టణం, బ్రహ్మానందపురంలో పార్టీ కార్యకర్త దారా వెంకయ్య(60) కుటుంబాన్ని పరామర్శించారు. వెంకయ్య గుండెపోటుతో గత ఏడాది అక్టోబర్ 27న మృతిచెందారు. వెంకయ్య కుమారుడు దాసు, కిషోర్, కుమార్తెలు సువార్త, మేరీలను భువనమ్మ ఓదార్చి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వెంకయ్య కుటుంబానికి రూ.3లక్షల చెక్కు అందించి ఆర్థికసాయం చేశారు. అనంతరం మంగళగిరి రూరల్ మండలం, నవులూరు గ్రామంలో పార్టీ కార్యకర్త వేమూరి కోటయ్య(63) కుటుంబాన్ని భువనమ్మ పరామర్శించారు. కోటయ్య గుండెపోటుతో గత ఏడాది అక్టోబర్ 27న మృతిచెందారు. కోటయ్య భార్య ఆరోగ్యమ్మ, కుమారులు మైనర్ బాబు, రాజు, వెంకటస్వామి, కుమార్తె అరుణలను భువనమ్మ ఓదార్చి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కోటయ్య కుటుంబానికి రూ.3లక్షల చెక్కు అందించి ఆర్థికసాయం చేశారు. అనంతరం మంగళగిరి రూరల్ మండలం, యర్రబాలెం గ్రామంలో పార్టీ కార్యకర్త జొన్నాదుల వెంకట కోటేశ్వరరావు(70) కుటుంబాన్ని భువనమ్మ పరామర్శించారు. కోటేశ్వరరావు గుండెపోటుతో గత ఏడాది అక్టోబర్ 2న మృతిచెందారు. కోటేశ్వరరావు భార్య దేవి, కుమారుడు కృష్ణ, కుమార్తె బుజ్జిలను భువనమ్మ ఓదార్చి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కోటేశ్వరరావు కుటుంబానికి రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం అందించారు. అనంతరం మంగళగిరి రూరల్ మండలం, కృష్ణాయపాలెం గ్రామంలో పార్టీ కార్యకర్త ఈపూరి దేవసహాయం(65) కుటుంబాన్ని భువనమ్మ పరామర్శించారు. దేవసహాయం గుండెపోటుతో గత ఏడాది అక్టోబర్ 23న మృతిచెందారు. దేవసహాయం భార్య లింగమ్మ, కుమారులు పెద్దబ్బాయ్, బుజ్జిబాబు, రవికుమార్, కుమార్తె మాణిక్యంలను భువనమ్మ ఓదార్చి, ధైర్యం చెప్పారు. కోటేశ్వరరావు కుటుంబానికి రూ.3లక్షలు ఆర్థికసాయం అందించారు. పర్యటన ముగిసిన అనంతరం ఉండవల్లిలోని గృహానికి చేరుకున్నారు.



**నేటి నరసరావుపేట పార్లమెంటు నియోజకవర్గ పర్యటన షెడ్యూల్**

*7వ తేదీ ఉదయం 10:00 - ఉండవల్లిలోని చంద్రబాబు నివాసం నుండి భువనమ్మ పర్యటన ప్రారంభమవుతుంది.*

*11:00 - ప్రత్తిపాడు నియోజకవర్గం, గుంటూరు కార్పొరేషన్, 16వ డివిజన్ బుడంపాడులో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.*

*11:35 - ప్రత్తిపాడు నియోజకవర్గం, వట్టిచెరుకూరు మండలం, అనంతవరప్పాడు గ్రామంలో పార్టీ కార్యకర్త కుటుంబానికి పరామర్శ.*

*మధ్యాహ్నం 12:05 - ప్రత్తిపాడు నియోజకవర్గం, వట్టిచెరుకూరు మండలం, వింజనంపాడు గ్రామంలో పార్టీ కార్యకర్త కుటుంబానికి పరామర్శ.*

*1:10 - చిలకలూరిపేట నియోజకవర్గం, ఎడ్లపాడు మండలం, ఎడ్లపాడు గ్రామంలో పార్టీ కార్యకర్త కుటుంబానికి పరామర్శ.*

*భోజన విరామం*

*3:05 - నరసరావుపేట నియోజకవర్గం, ములకలూరు గ్రామంలో పార్టీ కార్యకర్త కుటుంబానికి పరామర్శ.*

*3:55 - నరసరావుపేట నియోజకవర్గం, పాలపాడు గ్రామంలో పార్టీ కార్యకర్త కుటుంబానికి పరామర్శ.*

*సాయంత్రం 4:40 - నరసరావుపేట నియోజకవర్గం, అన్నవరం గ్రామంలో పార్టీ కార్యకర్త కుటుంబానికి పరామర్శ.*

*5:05 - అన్నవరం గ్రామంలో పార్టీ కార్యకర్త కుటుంబానికి పరామర్శ.*

*రాత్రి 7:35 - ఉండవల్లిలోని నివాసానికి చేరుకుంటారు.*









చైతన్యరథం

# భువనమ్మకోసం బారులు తీరిన మహిళా లోకం









నిజం గెలవాలి పర్యటనకు మంగళగిరి నియోజకవర్గం వచ్చిన భువనమ్మను చూసి సంఘీభావం తెలిపేందుకు నియోజకవర్గ మహిళలు రోడ్లపై బారులు తీరారు. భువనమ్మ పరామర్శించే ప్రతి కార్యకర్త ఇంటి వద్ద పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్దఎత్తున భువనమ్మకు ఘన స్వాగతం పలికారు. నిజం గెలవాలి....నిజమే గెలవాలి అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. మంగళగిరి పట్టణంలో మహిళలు భువనమ్మకు హారతులు పట్టారు. పెనుమాక గ్రామంలో భువనమ్మకు మహిళలు బ్రహ్మరథం పట్టారు. పెనుమాక సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహానికి భువనమ్మ పూలమాల వేసి నివాళులు అర్పించారు. తనకు పెద్దఎత్తున సంఘీభావం తెలిపిన పెనుమాక గ్రామస్తులకు భువనమ్మ ధన్యవాదాలు తెలిపారు. భువనమ్మ పర్యటన ప్రారంభం నుండి ముగింపు వరకు యువత పెద్దఎత్తున కేరింతలు కొడుతూ ఆమెకు తోడుగా ముందు వరుసలో నడిచారు. భువనమ్మ పర్యటించిన 7 గ్రామాలతో పాటు పెదవడ్లపూడి, దుగ్గిరాల, రేవేంద్రపాడు, మంగళగిరి పట్టణం, పెనుమాక గ్రామాల ప్రజలు ఆమెకు ఘనస్వాగతం పలికారు. మంగళగిరి నియోజకవర్గంలో పర్యటించిన భువనమ్మ తనకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన పార్టీ కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువతకు కృతజ్ఞతలు తెలుపుతూ ముందుకు సాగుతూ మంగళగిరి నియోజకవర్గ పర్యటన పూర్తిచేశారు.











చైతన్యరథం

# అసెంబ్లీ వేదికగా అసత్యాలా?

- అప్పులు, అభివృద్ధిపై అలవోకగా అబద్ధాలు
- ఏపీలో హద్దులు దాటిన ఆర్థిక అరాచకత్వం
- జగన్ ఆరోపణలను తిప్పికొట్టిన యనమల



అమరావతి: ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తన అసమర్థ, అస్తవ్యస్త పాలనను కప్పిపుచ్చుకోవడానికి అసెంబ్లీ వేదికగా అబద్ధాలను ప్రచారం చేసేందుకు ప్రయత్నించారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు విమర్శించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చకు ముఖ్యమంత్రి ఇచ్చిన సమాధానంలో నోటికొచ్చిన అబద్ధాలు అలవోకగా చెప్పారని మండిపడ్డారు. జగన్‌రెడ్డి ఆరోపణలు తిప్పికొడుతూ యనమల వివరణ ఇచ్చారు.

***1. సీఎం ఆరోపణ: రెట్టింపు స్థాయిలో చంద్రబాబు అప్పులు తెచ్చాడు***

*వాస్తవం:* తెదేపా హయాంలో 2 లక్షల కోట్లు అప్పు అని వైసీపీ హయాంలో రూ.3 లక్షల కోట్లు అని జగన్ చెప్పారు. బడ్జెట్ వెలుపల అసెంబ్లీకి తెలియకుండా చేసిన రూ.2 లక్షల కోట్ల అప్పులు దాచి పెట్టారు. అంటే ఈ పద్దు కింద వైసీపీ చేసింది రూ.5 లక్షల కోట్లు. ఇంకా కాగ్ కు కూడా తెలియని, చెప్పని అప్పులు, ఉద్యోగులకు బకాయిలు, కాంట్రాక్టర్లకు బిల్లులు.. ఇవన్నీ లెక్కలోకి తీసుకుంటే ఎంతవుతుందో జగనే చెప్పాలి. ఈ అప్పు రూ.2 లక్షల కోట్ల కంటే 3 రెట్లు ఉంటుందో, 4 రెట్లు ఉంటుందో మీరే నిర్ధారించాలి. జగన్ ప్రభుత్వ ఆర్థిక అరాచకత్వం హద్దులు దాటి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిని అంపశయ్య పైకి చేర్చింది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సైతం ఏపీ అప్పులపై అవాక్కయింది. రాష్ట్ర మొత్తం నికర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ)లో అప్పులు 35 శాతం మించకూడదు అని ఆర్థిక నిబంధన వుంది. తెదేపా హయాంలో ఎప్పుడూ 35 శాతం మించలేదు. జగన్ రెడ్డి తెచ్చిన అప్పుల ఫలితంగా అది 45 శాతం దాటి పోయింది. కాగ్ కూడ వైసీపీ ప్రభుత్వాన్ని తప్పు పట్టింది.

***2. సీఎం ఆరోపణ: రెవెన్యూ లోటు బాగా తగ్గించాం***

*వాస్తవం:* రాష్ట్రంలో అప్పులు తప్ప అభివృద్ధి అనేది ఎక్కడా కనపడదు. రాష్ట్ర రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు విపరీతంగా పెరుగుతున్నాయి. ఇది రాష్ట్రానికి మంచిది కాదు. అదుపు తప్పిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి కాగ్ లెక్కలు అద్దం పడుతున్నాయి. రెవిన్యూ లోటు (రూ. కోట్లలో):

| వ.నెం. | సంవత్సరం | రెవెన్యూ లోటు కోట్లలో | స్థూల ఆదాయంలో శాతం |
|---|---|---|---|
| 1. | 2014-15 | రూ.13,376 | 2.62 |
| 2. | 2015-16 | రూ.7,032 | 1.21 |
| 3. | 2016-17 | రూ.17,231 | 2.52 |
| 4. | 2017-18 | రూ.32,381 | 4.12 |
| 5. | 2018-19 | రూ.35,467 | 4.06 |
| 6. | 2019-20 | రూ.39,687 | 4.11 |
| 7. | 2020-21 | రూ.55,168 | 5.44 |
| 8. | 2021-22 | రూ.25,013 | 2.08 |

| వ.నెం. | సంవత్సరం | ద్రవ్య లోటు కోట్లలో | స్థూల ఆదాయంలో శాతం |
|---|---|---|---|
| 1. | 2014-15 | రూ.20,230 | 3.87 |
| 2. | 2015-16 | రూ.22,507 | 3.65 |
| 3. | 2016-17 | రూ.30,908 | 4.52 |
| 4. | 2017-18 | రూ.16,152 | 2.05 |
| 5. | 2018-19 | రూ.13,899 | 1.59 |
| 6. | 2019-20 | రూ.26,441 | 2.74 |
| 7. | 2020-21 | రూ.35,541 | 3.50 |
| 8. | 2021-22 | రూ.8,611 | 0.72 |

2018-19లో రూ.13,899 కోట్లు ఉన్న ద్రవ్యలోటు రెండు సంవత్సరాలలో రూ.35,541 కోట్లకు చేరింది. జగన్ హయాంలో మొదటి రెండు సంవత్సరాలు కలిపి రూ.62 వేల కోట్ల మేర ద్రవ్య లోటు. తెదేపా 5సంవత్సరాల లోటుకు ఇది సమానం. ఏ రాష్ట్రంలోనూ ఇంత లోటు లేదు.

2019-20/2020-21లో బడ్జెట్‌లో చూపని అప్పులు రూ. 26,907 కోట్లు, రూ.38,313 కోట్లు కలిపి చూస్తే ద్రవ్య లోటు 6.76 శాతం, 9.60 శాతంగా నిర్ధారణ అవుతుంది. తెదేపా హయాంలోని 4 శాతం ద్రవ్య లోటు నుండి 9.6 శాతానికి పెరగడం జగన్ ఘనత. 2022-23 సంవత్సర సమాచారం ఎన్నో లొసుగులతో ఉంది. ఫిబ్రవరి 2022, మార్చి 2022 ల మధ్య అనేక లోపాలున్నాయి. అందువల్ల ఆడిట్ అయ్యే వరకు వేచి చూడాలి.

***3. సీఎం ఆరోపణ: ఆర్థిక నిర్వహణ ఎంతో మేలుగా ఉంది***

*వాస్తవం:* ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ అధ్వాన్నం అని, అప్పులపై వడ్డీలు చెల్లించేందుకు, రోజువారీ ఖర్చులకు అప్పు తెస్తున్నారని, రుణం తీసుకొని పాత అప్పులు తీరుస్తున్నారని, ఆస్తులు సృష్టించకుండా రెవెన్యూ ఖర్చులకు వినియోగిస్తున్నారని కాగ్ తీవ్రంగా దుయ్యబట్టింది. అంతే కాదు రహస్య అప్పులతో ప్రమాదమని కూడా హెచ్చరించింది. లక్షల రూపాయలు అప్పులు తెచ్చి ఖర్చు చేసి సకాలంలో బిల్లులు రాక, అప్పులు తీర్చలేక సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెస్తున్న అప్పులకు సంబంధించి వివరణ కోరినా, ప్రభుత్వం స్పందించడం లేదని కాగ్ నివేదిక తెలిపింది. అంతే కాదు ఆదాయం కంటే చేస్తున్న అప్పులే అధికంగా ఉన్నాయని కాగ్ తెలిపింది

***4. సీఎం ఆరోపణ : హామీలన్నీ అమలు చేసాం***

*వాస్తవం :* హామీల అమలు గురించి జగన్ మాట్లాడడం విడ్డూరం. మీరు ఇచ్చిన హామీల అమల కోసం ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్నారు. ఈ నెలలో ఈ రోజుకూ పెన్షన్లు, జీతాలు ఇవ్వలేదు. రిటైర్ అయిన వారికి, పనులు చేసిన వారికి బిల్లులు లేవు.. మీ దగ్గర నుంచి పాఠాలు నేర్చుకోవలసిన అవసరం మాకు లేదు. రాష్ట్ర అదాయాన్ని గతంలోనూ పెంచి చూపించాం. మళ్లీ చేసే సత్తా మాకుంది. చివరిగా ఒక్క పెట్టుబడి రాలేదు.. ఒక్క కంపెనీ రాదు.. ఒక్క ఉద్యోగం రాదు.. ఆదాయం ఎలా పెరుగుతుంది జగన్‌రెడ్డీ? మీ అసమర్థ పాలన వల్లే రాష్ట్రం 3 దశాబ్దాలు వెనక్కి వెళ్లింది. ప్రజలు ఇంకా మీ అబద్ధాలను నమ్ముతారనుకోవడం మీ అవివేకం.

***5 సీఎం ఆరోపణ: ఏ గ్రామానికి వెళ్లినా చంద్రబాబు చేసిందేమీ లేదు***

*వాస్తవం:* మీ హయాంలో కొత్తగా ఒక్క సాగునీటి ప్రాజెక్టు నిర్మించారా? కొత్తగా ఒక్క ఎకరం సాగు విస్తీర్ణం పెంచారా? కొత్తగా ఒక్క రోడ్డు వెయ్యక పోగా రోడ్ల పై గుంటలు పూడ్చిన దిక్కు కూడా లేదు. ఒక్క హాస్పటల్ నిర్మించారా? ఒక్క పాఠశాల, కళాశాల నిర్మించారా?

***6 సీఎం ఆరోపణ: వృద్ధి రేటు పెరిగింది..***

*వాస్తవం:* 2019-20లో 6.8శాతం వృద్ధి రికార్డు అయిందని ముఖ్యమంత్రి కూడా గొప్పలు చెప్పారు. కానీ 2018-19 కంటే ఆదాయంలో ఒక శాతం కూడా పెరుగుదల లేదు. అంటే దాని అర్థం వృద్ధి రేటు చూపించుకోవడం కోసం 2018-19 జీఎస్‌డిపి అంకెలను తగ్గించి చూపారనే మా ఆరోపణకు ఆర్థికమంత్రి బుగ్గన సిద్ధాంతం అక్షరాల అన్వయిస్తుంది.

2020-21లో పాజిటివ్ గ్రోత్ రేట్ వచ్చిన ఏకైక రాష్ట్రం మనదేనని, 2021-22లో దేశంలోనే వృద్ధి రేటులో నెంబర్ వన్ స్టేట్ అని జగన్ గొప్పగా చెప్పారు. 2020-21లో దేశ వృద్ధి రేటు 6 శాతం ఉంటే, మణిపూర్, మేఘాలయ తప్పించి ఎక్కడా పాజిటివ్ వృద్ధి రేటు లేకుంటే ఆంధ్రప్రదేశ్ మాత్రమే పాజిటివ్ గ్రోత్ రేటును నమోదు చేసిందన్నారు. ఇదే ముఖ్యమంత్రి గతంలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు 2017, మార్చి 15న బడ్జెట్ పై పత్రికా సమావేశం నిర్వహించి.. చంద్రబాబు నాయుడు హయాంలో దేశ వృద్ధి రేటు కంటే రాష్ట్ర వృద్ధి రేటు ఎక్కువగా ఉండటం నమ్మశక్యం కానిదని, దేశం కంటే మనం గొప్పగా వృద్ధి చెందుతున్నామని చెబితే అది పూర్తి అబద్ధమని తేల్చారు. మరి అదే ప్రకటన ఇప్పుడు కూడా వర్తిస్తుందా?

7. రాష్ట్రంలో పవర్ రంగంలోని కంపెనీలతో సహా ఏ పీయస్‌యూకు 4 సంవత్సరాలుగా ఆడిట్ జరపలేదు. కాగ్ చెప్పినా అప్పులను కప్పిపుచ్చడానికి ఆడిట్ జరపలేదు. కావున ఆ లెక్కలకు నిబద్ధత లేదు.
8. తెదేపా హయాంకు సంబంధించిన జీఎస్‌డీపీ లెక్కలు, కేంద్ర ప్రభుత్వం నిర్ధారించిన వైసీపీ హయాంలో జీఎస్‌డీపీ లెక్కలు ఇంకా నిర్ధారణ కావలసి ఉన్నది. ఈ రెండింటినీ పోల్చడం అసంబద్ధమవుతుంది.
9. అన్ని రాష్ట్రాల వలె ఆంధ్రప్రదేశ్‌కు కూడా కేంద్రం నిధులు ఇచ్చింది. విభజన కష్టాలు తెలుగుదేశంపార్టీ హయాంలో కూడా ఉన్నాయి. వీటిని సాకుగా చూపి ఆదాయం తగ్గిపోయిందని చెప్పడం అసమర్థతను కప్పిపుచ్చుకోవడమే. 2018-19లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.19 వేల కోట్లు అయితే 2022-23 లో రూ.43 వేల కోట్లు వచ్చింది. మరి దీనికేం చెబుతారు?
10. చంద్రబాబు హయాంలోనే రెవెన్యూ లోటు ఉంటుందని ఎగతాళిగా మాట్లాడుతున్నారు. మా హయాంలో చివరి సంవత్సరం రూ.18 వేల కోట్లు రెవెన్యూ లోటు ఉంటే మీరు ప్రతి సంవత్సరం రూ.36 వేల కోట్లు రెవెన్యూ లోటు చేశారు.

# హైకోర్టు ఆదేశాలతో వెనక్కి తగ్గిన పోలీసులు

## ఎమ్మెల్యే ఏలూరికి 41ఎ నోటీసులు ఇస్తాం • మెమో దాఖలు చేసిన పోలీసులు

అమరావతి: బాపట్ల జిల్లా పర్చూరు టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుపై పెట్టిన అక్రమ కేసులో హైకోర్టు ఆదేశాలతో పోలీసులు వెనక్కి తగ్గారు. ఏడేళ్ల లోపు జైలు శిక్షకు వీలున్న కేసుల్లో సీఆర్‌పీసీ సెక్షన్ 41ఏ నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయటానికి ప్రయత్నించటం ఏమిటని పోలీసులపై హైకోర్టు మండిపడిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిటీషన్‌పై మంగళవారం రెండోరోజు కూడా హైకోర్టు విచారణ జరిపింది. కోర్టు ఆగ్రహం వ్యక్తం చేయటంతో 41ఏ నోటీసు నిబంధనలు అనుసరిస్తామని కోర్టుకు ప్రభుత్వం తరుపున న్యాయవాది హామీ ఇచ్చారు. ఈ మేరకు ఏపీ పోలీసులు మెమో దాఖలు చేశారు. పోలీసుల మెమోలోని వివరాలను హైకోర్టు నమోదు చేసింది. నోటీసులు ఇచ్చి ఎమ్మెల్యే ఏలూరి వివరణ తీసుకోవాలని పోలీసులకు హైకోర్టు సూచించింది. పోలీసులు అరెస్టు చేస్తారని ఎంపీ, ఎమ్మెల్యేలే భయపడుతుంటే సామాన్యుల పరిస్థితి ఏమిటని




హైకోర్టు ఘాటుగా వ్యాఖ్యానించింది. పోలీసుల తీరుపై ఎమ్మెల్యే ఏలూరి ముందస్తు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని, సీఆర్పీసీ 41ఏ నిబంధనలు పాటించేలా అదేశాలు ఇవ్వాలని రెండు అనుబంధ పిటిషన్‌లు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో హైకోర్టు స్పందించింది. దీంతో 41ఏ నోటీసులు ఇస్తామని పోలీసులు కోర్టుకు విన్నవించారు.

ఇటీవల మార్టూరులోని గ్రానైట్ ఫ్యాక్టరీల్లో అనుమతులు లేకుండా వైసీపీ నేతలతో కలిసి తనిఖీలు చేస్తున్న మైనింగ్ అధికారులను ఎమ్మెల్యే ఏలూరి ప్రశ్నించారు. కర్రలు, కారం పొడులతో తనిఖీలకు రావటం ఏమిటని, నిబంధనలు తుంగలో తొక్కి ఇలా వైసీపీ నేతలతో వచ్చి దురుసుగా ప్రవర్తించడాన్ని ఆయన తప్పు పట్టారు.

ఈ నేపథ్యంలో రాజకీయ కక్షలో భాగంగా గ్రానైట్ ఫ్యాక్టరీల యజమానులు, తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులపై అక్రమ కేసులు బనాయించారు. ఎమ్మెల్యే ఏలూరి అనుచరులతో పాటు, గ్రానైట్ ఫ్యాక్టరీల యజమానులను అరెస్టు చేసి జైలుకు పంపారు. ఈ కేసులో ఎమ్మెల్యే ఏలూరిని ఏ 8 గా చేర్చి అరెస్టు చేసేందుకు పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. దీంతో ఏలూరి కోర్టును ఆశ్రయించారు.

చైతన్యరథం

# ఓట్ల దొంగలపై సీబీఐ విచారణ జరిపించాలి

- సీఈఓ కార్యాలయంలోకి ఐప్యాక్ సిబ్బంది చొరబాటా?
- ఓటమి భయంతో ఓటర్ల జాబితాలో జగన్ అక్రమాలు
- జగన్ ఎమ్మెల్యేలను బదిలీ చేస్తే.. వారు ఓటర్లను బదిలీ చేయించుకుంటున్నారు
- వాలంటీర్లతో ఓటర్ల డేటా సేకరణ
- సీఈఓకు అచ్చెన్నాయుడు ఫిర్యాదు



అమరావతి: ఓటర్ల జాబితాలోని అవకతవకలు, రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయంలో ఐప్యాక్ సిబ్బంది చొరబడటం, కులగణన పేరుతో ప్రజల వ్యక్తిగత వివరాలను వాలంటీర్లు సేకరించటం సహా ఎన్నికల్లో గెలుపు కోసం జగన్ రెడ్డి అనుసరిస్తున్న తప్పుడు విధానాలపై సీబీఐ విచారణ జరిపించాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, వర్ల రామయ్యతో కలిసి మంగళవారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిని కలిసి ఓటర్ల జాబితాలో అధికార వైసీపీ పాల్పడుతున్న అక్రమాలపై అచ్చెన్నాయుడు ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

ప్రధానంగా మూడు విషయాలపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధాకారికి వినతి పత్రాలు ఇచ్చామని అచ్చెన్నాయుడు చెప్పారు. ఓటర్ల జాబితాలో అవకతవకలకు సంబంధించి,అధికారపార్టీ వ్యవహరిస్తున్న తీరుగురించి మొదట్నుంచీ జరుగుతున్న పరిణామాలను మరోసారి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధాకారికి వివరించాం. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా ప్రజలు, తనను.. తన ప్రభుత్వాన్ని సాగనంపడం ఖాయమని గ్రహించాకే జగన్‌రెడ్డి ఓటర్ల జాబితాలో అవకతవకలకు తెరలేపాడు. వాలంటీర్లను, సచివాలయ సిబ్బందిని వినియోగించుకొంటూ ఎన్నికల్లో లబ్ధిపొందాలని జగన్‌రెడ్డి ఒక పథకం ప్రకారం ముందుకు వెళ్తున్నాడు. రాష్ట్రంలో ఓట్ల దొంగలు పడ్డారని గతంలో ఇక్కడే అనేకసార్లు చెప్పాము. వాలంటీర్లను ఇంటింటికీ పంపి, ఓటర్ల వివరాలు సేకరిస్తున్నారని, ఆఖరికి ఎవరు ఏ పార్టీ సానుభూతిపరులో కూడా సమాచారం సేకరిస్తున్నారని అలాంటివి జరక్కుండా చర్యలు తీసుకోవాలని కూడా గతంలో అనేకసార్లు ఎన్నికలసంఘాన్నికోరాం.అదలా ఉంటే ఇప్పుడు ఏకంగా రాష్ట్రఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయంలోనే ఓట్ల దొంగలు ప్రవేశించారు. ఇలాంటి చర్యలు కరడుగట్టిన నేరస్థులకు తప్ప సామాన్యుల ఊహకు కూడా అందనివని అచ్చెన్నాయుడు అన్నారు.

### సానుకూలంగా స్పందించారు

మరోపక్క ఐ ప్యాక్ సిబ్బంది ఏకంగా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయంలోకే చొరబడి మొత్తం ఓటర్ల సమాచారం సేకరించి ఓటర్ల జాబితాను తారుమారు చేసే పనిలో నిమగ్నమైందని ప్రముఖ దినపత్రికల్లో కథనాలు వచ్చాయి. ఇలాంటి సందర్భంలో సీఈఓ చెప్పే వాదన కాకుండా, తక్షణమే మొత్తం వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించాలని కోరాం. మా పార్టీ ఎంపీలు కూడా ఢిల్లీ లో ఇదే అంశంపై కేంద్ర ఎన్నికల కమిషనర్ కు ఇప్పటికే ఫిర్యాదు చేశారు. ఈ రోజు మేం కూడా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు చేశాం. ఇలానే జరిగితే రాష్ట్రంలో ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు ఎలా జరుగుతాయో ఎన్నికల కమిషన్ కూడా ఆలోచించాలి. ఓటర్ల జాబితాలోని అవకతవకలపై సీబీఐ విచారణ జరిపించాలన్న మా విజ్ఞప్తిపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కూడా సానుకూలంగా స్పందించారని అచ్చెన్నాయుడు తెలిపారు.

### 10వేల ఓట్లు బదిలీ చేయిస్తున్నారు: బొండా

వైసీపీ ప్రభుత్వం ఏవిధంగా వ్యవస్థల్ని దుర్వినియోగం చేస్తోందో ప్రజలు గ్రహించాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థిగా నియమితులైన వెల్లంపల్లి శ్రీనివాస్.. వాలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి, పోలీసులకు బహుమతులు ఇస్తూ తన పనులు చేయించుకుంటున్నాడు. వైసీపీకి ఓట్లేయడానికి ఒప్పుకోకపోయినా, ప్రజలు తమ దారికి రాకపోయినా పథకాలు ఆపేస్తామని వారిని బహిరంగంగానే బెదిరిస్తున్నాడు. మాజీ మంత్రి వెల్లంపల్లి, అతని అనుచరులు, వాలంటీర్ల బెదిరింపులకు సంబంధించిన వివరాల్ని, ఫోటోల్ని ఎన్నికల కమిషనర్ ఎదుట ఉంచాం. అలానే మీడియాకు కూడా విడుదల చేస్తున్నాం. విజయ వాడలో ఏ కల్యాణ మండపంలో చూసినా వాలంటీర్లు, సచివాలయ సిబ్బందితో జరుగుతున్న సమావేశాలే కనిపిస్తున్నాయి. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి సెంట్రల్ నియోజకవర్గంలోకి 10వేల ఓట్లు బదిలీ చేయడానికి దరఖాస్తులు పెట్టారు. దానిపై కూడా ఆధారాలతో సహా ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేశాం. జనవరి 22న ఓటర్ల జాబితా విడుదలయ్యాక వెంటనే 10వేల మంది ఓటర్లు ఎక్కడ నుంచి వచ్చారో ఆలోచించరా? అధికారులు వాలంటీర్ల సాయంతో ఇష్టానుసారం దొంగఓట్లు చేరుస్తున్నారు. సచివాలయ సిబ్బంది, వాలంటర్లకు బహుమతులు పంచుతున్నప్పుడే మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదుచేశాం. కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు రూ.70 కోట్ల డబ్బు సీజ్ చేసినట్లు అధికారులు గర్వంగా చెబుతున్నారు. మరి మేం ఇచ్చిన ఫిర్యాదుపై ఎందుకు స్పందించలేదు? ఈ విధంగా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి స్పందించపోతే కేంద్ర ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని బొండా స్పష్టం చేశారు.

### అప్పుడే ప్రలోభాలకు తెరలేపాడు: వర్ల రామయ్య

ముఖ్యమంత్రి జగన్‌కు, వైసీపీ అభ్యర్థులకు ఓటమి భయం పట్టుకుందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. దాంతో ముందస్తుగా అభ్యర్థుల్ని ప్రకటించినట్టే, ముందే ప్రలోభాలకు తెరలేపాడు ఈ ముఖ్యమంత్రి. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో పోలీసుల సమక్షంలోనే బహుమతులు పంచుతుంటే వారేం చేస్తున్నారు? చాలా నియోజకవర్గాల్లో వైసీపీ నేతలు ఓటర్ల జాబితాను ముందు పెట్టుకొని మరీ వివిధ రకాల బహుమతులు పంచుతున్నారు. అవినీతి సొమ్ము ఖర్చుపెట్టి ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నిస్తున్న ముఖ్యమంత్రికి, వైసీపీ నేతలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి. ఈ వ్యవహారంపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు చేశాం. ఆయన కూడా జిల్లా కలెక్టర్లకు లేఖ రాసి వెంటనే చర్యలు తీసుకునేలా చూస్తానని చెప్పారు. ఇలానే వ్యవహరిస్తే ఎన్నికలు ఒక ప్రహసనంగా మారతాయి. ఈ వ్యవహారంపై అవసరమైతే న్యాయపోరాటం చేస్తాం. ఈసీలో దొంగలు పడ్డారని పత్రికల్లో కథనాలు వస్తే విచారణ జరిపించాల్సిన బాధ్యత ఎన్నికల కమిషనర్ పై లేదా? అందుకే సీబీఐ విచారణ కోరుతున్నాం. ఐప్యాక్ సిబ్బంది ఇలా అన్నింట్లో చొరబడితే ఎన్నికలు సజావుగా, సక్రమంగా ఎలా జరుగుతాయని రామయ్య ప్రశ్నించారు.

## ఎంత దూరమైనా వెళతాం...

వేల కొద్దీ దొంగ ఓట్లు చేరుస్తూ వైసీపీ నేతలు ప్రజాస్వామ్య విరుద్ధంగా ఎన్నికల్లో గెలవడానికి చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేస్తున్నారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం టీడీపీ ఎంత దూరమైనా వెళ్తుంది. బహుమతుల పంపిణీకి పోలీసుల్ని కాపలాగా నియమించడంపై కూడా విజయవాడ పోలీస్ కమిషనర్‌పై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయబోతున్నాం. విజయవాడ మున్సిపల్ కమిషనర్, పోలీస్ కమిషనర్లు, వారికి సహకరిస్తూ చట్టవిరుద్ధంగా పనిచేస్తున్న అధికారులు.. కేంద్ర ఎన్నికల కమిషన్ చర్యలకు బాధ్యులు కాక తప్పదని బొండా హెచ్చరించారు.

## వ్యక్తిగత సమాచారం సేకరిస్తూ, టీడీపీ ఓట్లను తొలగిస్తున్నారు

రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి(సీఈఓ) కార్యాలయంలో నియమితులైన సిబ్బందిలో కొందరు ఐప్యాక్‌కు చెందినవారు ఉన్నారు. జగన్‌రెడ్డి కోసం పనిచేస్తున్న ఐప్యాక్ విభాగానికి చెందిన కొంత మందిని సీఈవో కార్యాలయంలో నియమించి, పూర్తి సమాచారం తీసు కొని తెలుగుదేశంపార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తున్నారు. 15రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ వస్తుందని అనుకుంటున్న సమయంలో ఈ ప్రభుత్వం బీసీ జనగణన పేరుతో వాలంటీర్ల ద్వారా ప్రజల వ్యక్తిగత సమాచారం సేకరించడం దుర్మార్గం. ఆఖరికి వేలిముద్రలు కూడా తీసుకొని ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని తస్కరి స్తున్నారనే విషయం ఎన్నికల ప్రధానాధికారికి తెలియ చేస్తే ఆయన కూడా ఒప్పుకున్నారు. ఇటీవల విడుదలైన ఓటర్ల జాబితాలో చనిపోయిన ఓటర్లను తొలగించ లేదు. అలానే దొంగఓట్లపై, ఒకే డోర్ నంబర్‌తో ఉన్న ఓట్లపై కూడా చర్యలు లేవు. కొన్నిచోట్ల డబుల్ ఎంట్రీలు ఉన్నాయి. అవన్నీ అలా ఉంటే జగన్‌రెడ్డి కొత్తగా తన పార్టీ ఎమ్మెల్యేలను ఒక నియోజక వర్గం నుంచి మరో నియోజకవర్గానికి మారుస్తుంటే, ఆ విధంగా ట్రాన్స్‌ఫర్ అయిన అభ్యర్థులు తమ పాత నియోజకవర్గాల్లోని ఓటర్లను కొత్త నియోజకవర్గాలకు బదిలీ చేయించడానికి అధికారులకు దరఖాస్తులు పంపే పనిలో నిమగ్నమయ్యారు. ఇంతకంటే దుర్మార్గం ఉంటుందా? ఈ విధంగా ఓట్లను ఒక నియోజక వర్గం నుంచి మరో నియోజకవర్గానికి బదలాయించడంపై దృష్టిపెట్టాలని సీఈఓను కోరాం. కానీ ఆయన వైఖరి మరోలా ఉందని అచ్చెన్నాయుడు అన్నారు.



# పథకాల్లో కోతలు, పన్నుల మోతలు

- హామీల అమల్లో విఫలం
- రాష్ట్రంపై రూ.12లక్షల కోట్ల అప్పుల భారం
- తాడేపల్లి ప్యాలెస్‌కు టన్నుల్లో నోట్ల కట్టలు
- అంతిమంగా ఇదీ జగన్ రెడ్డి సాధించింది
- గవర్నర్ ప్రసంగంలో వాస్తవాలు లేకుండా చేశారు
- ప్రచార ఆర్భాటంతో ప్రజల సొమ్ము తగలేస్తున్నారు
- జగన్ రెడ్డి ప్రజలకు చేసిన మేలు శూన్యం
- గవర్నర్ ప్రసంగంలో అవినీతి ప్రస్తావన లేకుండా జాగ్రత్త పడ్డాడు
- రూ.4లక్షల కోట్లు ఎక్కడ ఎవరికి పంచారో ముఖ్యమంత్రి చెప్పాలి
- ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి ధ్వజం

అమరావతి: అసెంబ్లీ సాక్షిగా గవర్నర్‌తో అబద్ధాలు చెప్పించిన ముఖ్యమంత్రి ఎల్లకాలం ప్రజల్ని మోసగించ లేడని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి విమర్శించారు. గోబెల్స్ ప్రచారాన్ని తలపించిన గవర్నర్ ప్రసంగంలో అంకెలు పెంచి చెప్ప డం తప్ప ఎక్కడా వాస్తవాలు లేవని, ప్రభుత్వం తనకు ఇచ్చిన కాగితాల్లోని అబద్ధాలు చెప్పలేక ఆఖరికి గవ ర్నర్ కూడా నాలుగుసార్లు మంచినీళ్లు తాగారని ఎద్దేవా చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పులమయం చేసిన జగన్.. నవరత్నాల ముసుగులో దోపిడీకి పాల్పడి, మోసకారి సంక్షేమంతో ప్రజల్ని వంచించాడని మండిపడ్డారు. అన్ని రంగాల్లో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. ముఖ్యమంత్రి కి పేర్ల పిచ్చి,రంగుల పిచ్చి తప్ప ప్రజలకు సుపరిపాల న అందించాలనే ఆలోచనే లేకుండా పోయింది. దేశా నికి రాజ్యాంగాన్ని అందించినగొప్ప మహానీయుడి పేరు కూడా తీసేసిపథకాలకు తనపేరు పెట్టుకోవడం ద్వారా జగన్‌రెడ్డి తన ప్రచార పిచ్చిని పతాకస్థాయికి చేర్చాడు. అమ్మఒడి పథకం బ్రహ్మాండంగా అమలు చేస్తున్నట్టు గవర్నర్ ద్వారా జగన్‌రెడ్డి చెప్పించాడు. రాష్ట్రంలో 84 లక్షల మంది విద్యార్థులుంటే, కేవలం 43లక్షల మంది కి అమ్మఒడి ఇవ్వడం బ్రహ్మాండం ఎలా అవుతుందో ముఖ్యమంత్రే చెప్పాలి. ఏటా రూ.15వేలు అందిస్తానని చెప్పి, రూ.13వేలు ఇవ్వడం ఎలాంటి ఉద్ధరణో కూడా ఆయనే చెప్పాలి. అమ్మఒడి పథకం ద్వారా నాలుగున్న రేళ్లలో జగన్‌రెడ్డి తల్లులకు రూ.9,250 కోట్లు ఎగ్గొట్టా డని గోరంట్ల విమర్శించారు.

## వాస్తవాలు లేకుండా చేశారు

ఫీజు రీయింబర్స్‌మెంట్ పేరుతో పీజీ విద్యార్థులకు పంగనామాలు పెట్టాడు. ఇంజనీరింగ్ విద్యార్థులకు నాలుగు విడతలు రీయింబర్స్‌మెంట్ సొమ్ము ఎగ్గొట్టా డు. జగనన్న వసతిదీవెన పథకం కింద ఒక్కో విద్యార్థికి నాలుగున్నరేళ్లలో రూ.90వేలు ఇవ్వాల్సి ఉంటే, కేవలం రూ.30వేలు ఇచ్చి మమ అనిపించాడు. ఇలా అన్ని పథకాల్లో కోతలే. వివిధ వృత్తుల వారికి ఏటా రూ.10 వేలు ఇస్తానని చెప్పి, అర్హులసంఖ్యలో కోతలు పెట్టాడు. ఆటో డ్రైవర్లు రాష్ట్రంలో 13 లక్షల మంది ఉంటే, జగన్ రెడ్డి కేవలం 2.50లక్షల మందికే ఆర్థికసాయం అం దించాడు. రాష్ట్ర ప్రభుత్వ ఎకనామిక్ సర్వే ప్రకారం రాష్ట్రంలో వాహనాలు ఉన్నవారి సంఖ్య 12.80 లక్షలు అయితే, వాహన మిత్ర పథకం కింద జగన్‌రెడ్డి కేవలం 2.78లక్షల మందికే ఆర్థికసాయం అందించాడు. లబ్ధి దారుల సంఖ్యలో కోతపెట్టడమే గాకుండా దేశంలో ఎక్కడాలేని విధంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచాడు. రోడ్డు పన్ను, గ్రీన్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఛార్జీలు భారీగా పెంచాడు. చేనేత కార్మికులు రాష్ట్రంలో 31లక్షల మంది ఉంటే, కేవలం 81వేల మందికి రూ.24వేలు మాత్రమే అందించాడు. కేంద్ర ప్రభుత్వం నూలుపై ఇచ్చే రాయితీ సొమ్ముని కూడా ఎగ్గొట్టాడు. రాష్ట్రంలో 13లక్షల మంది టైలర్లు, 5.50లక్షల మంది నాయీబ్రాహ్మణులు, 28.63లక్షల మంది రజకులు ఉంటే, జగనన్న చేదోడు పథకం కింద కేవలం మొత్తంగా అన్నివర్గాలకు కలిపి 3.20లక్షల మందికే రూ.10వేల ఆర్థికసాయం అం దించాడు. ఈ ఒక్క పథకంలోనే ఎంతమందికి దగా చేశాడో చూడాలి. రాష్ట్రప్రభుత్వం తరుపు ఇవ్వాల్సింది ఇవ్వకపోగా, చేతివృత్తుల వారికి కేంద్రం అందించే స్వయం ఉపాధి రుణాలు కూడా అందకుండా చేశాడు. వీటన్నింటికీ తోడు చంద్రబాబు పేదలకు అందించిన పెళ్లికానుక, రంజాన్ తోఫా,చంద్రన్న బీమా, విదేశీవిద్య పథకాల్ని కూడా రద్దుచేశాడు. దళితులు, బీసీలు, మైనా రిటీల కోసం టీడీపీ ప్రభుత్వం ప్రత్యేకంగా అమలు చేసిన 120కి పైగా పథకాలు రద్దుచేశాడు. ఎన్నికలు దగ్గరకొచ్చాయని ఆఖరి సంవత్సరంలో అన్ని పథకాలు అందిస్తానని కల్లబొల్లి మాటలు చెబుతున్నాడు. ఆఖరికి సామాజిక పింఛన్లు పెంచకుండా వృద్ధులు, వితంతువు లు,వికలాంగుల్ని వంచించాడు. అసంఘటిత కార్మికుల రేషన్ కార్డులు కూడా రద్దుచేస్తున్నాడు. ఇవేవీ చెప్ప కుండా గవర్నర్ ప్రసంగం పేరుతో అబద్ధాలు చెప్పిం చారని గోరంట్ల దుయ్యబట్టారు.

## అవినీతి ప్రస్తావన ఎందుకు లేదు?

పోలవరం సహా అన్ని జలవనరుల ప్రాజెక్టుల్ని పడు కోబెట్టారు. పోలవరం ప్రాజెక్ట్ టీడీపీ హయాంలో 72 శాతం పూర్తయిందని ఈప్రభుత్వమే చెప్పింది. 5ఏళ్లలో మిగిలిన పనిని పూర్తిచేయలేక రివర్స్ టెండరింగ్ డ్రామాలాడి చివరకు మొత్తం ప్రాజెక్టునే గోదాట్లో ముం చేశారు. ప్రాజెక్టులు, డ్యామ్‌ల గేట్లను కూడా సమర్థవం తంగా నిర్వహించలేక కొట్టుకు పోయేట్టు చేశారు. పరి శ్రమలు లేవు..పెట్టుబడులు లేవు.. సంక్షేమం అరకొరే. మరోపక్క వివిధ రకాల పన్నులు, ఛార్జీలు భారీగా పెంచేశారు. గవర్నర్ ప్రసంగంలో ఒక్క అవినీతి ప్రస్తా వనే లేకుండా చేశారు. ముఖ్యమంత్రే పెద్ద అవినీతి పరుడు కాబట్టి,ఆ ప్రస్తావన లేకుండా జాగ్రత్త పడ్డాడని గోరంట్ల ఎద్దేవా చేశారు.



## ప్రజలకు చేసిన మేలు శూన్యం

దళితులపై జరిగిన దాడులు, హత్యలు, వేధింపుల ప్రస్తావన గవర్నర్ ప్రసంగంలో ఎందుకు లేదు? బీసీలపై జరిగిన దమనకాండ ఊసేది? మైనారిటీలపై సాగిస్తున్న దమనకాండ గురించిన ప్రస్తావన ఎందుకు లేదు? కేంద్రప్రభుత్వం స్థానిక సంస్థలకు ఇచ్చిన నిధు లు కూడా పక్కదారి పట్టించడంతో ఆఖరికి వైసీపీ సర్ప ంచ్‌లు కూడా రోడ్డెక్కారు. స్థానికసంస్థల ప్రజాప్రతి నిధుల్లో 90శాతం మంది వైసీపీ వారున్నా జగన్‌రెడ్డి వాళ్లను రోడ్డెక్కించడం ఏమిటి? రోడ్లన్నీ గుంతలమ యం.. నడుములు విరిగిపోతున్నా ముఖ్యమంత్రిలో చలనం లేదు. రోడ్లు సరిగా లేక ప్రమాదాల బారిన పడి వందలమంది చనిపోతున్నా, సిగ్గులేకుండా గవ ర్నర్ ప్రసంగంలో రోడ్లన్నీ అద్దాల్లా ఉన్నాయని చెప్పిం చారు. రాష్ట్రప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వకపోవ డంతో కేంద్రప్రభుత్వ పథకాల నిధులు కూడా ఆగి పోయాయి. మహిళలపై నేరాలు... ఘోరాల్లో రాష్ట్రమే దేశంలో నంబర్-1 స్థానంలో ఉంది.దిశా యాప్ పేరు తో మహిళల్ని మోసగించాడు. ఉన్న రక్షణచట్టాలు సక్ర మంగా అమలుచేయకుండా ఉత్తుత్తి చట్టాలు తీసుకొస్తే రక్షణ ఎక్కడుంటుంది? వేలకొద్దీ రైతుభరోసా కేంద్రాలు నిర్మించినట్టు, అవే రైతులకు అన్నీ అందిస్తున్నట్టు గవ ర్నర్ ప్రసంగంలో చెప్పించారు. రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రందేశంలోనే అగ్రస్థానంలో ఉన్న విషయం మాత్రం చెప్పలేదు. కేంద్రప్రభుత్వం ఇచ్చే సొమ్ముతో సంబంధం లేకుండా ఏటా ప్రతిరైతుకి రూ.13, 500లు ఇస్తానన్న జగన్‌రెడ్డి, రైతుల సంఖ్యలో కోతవేసి ఇస్తానన్న సొమ్ము ని రూ.7,500లకు ఎందుకు తగ్గించాడు? సున్నా వడ్డీ రుణాలు ఎంతమంది రైతులకు ఇచ్చాడో చెప్పాలి? కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకపోవడంతో వారు పనులు చేయడానికి ముందుకు రావడం లేదు. 4 ఏళ్ల 10 నెలల్లో జగన్ రెడ్డి రాష్ట్రంపై రూ.12 లక్షల కోట్ల అప్పులభారం మోపాడు. ప్రతి వ్యక్తి తలపై రూ.2.05 లక్షల అప్పు వేశాడు. 15 రోజులకోసారి బటన్ నొక్కుడు పేరుతో వందలకోట్ల ప్రజాధనం ప్రచార ఆర్భాటానికి తగలేయడం తప్ప ప్రజలకు ఒరిగింది శూన్యమని గోరంట్ల విమర్శించారు.

## హామీలు ఏమయ్యాయి?

రాష్ట్రానికి ప్రత్యేకహోదా సాధించి యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పిస్తానని, 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానని, ఏటా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానన్న జగన్ రెడ్డి హామీలన్నీ బూటకాలుగానే మిగిలిపోయాయి. మద్యం అమ్మకాలతో గత ప్రభుత్వానికి ఏటా రూ.7వేల కోట్ల ఆదాయం వస్తే, జగన్ రెడ్డి వచ్చాక కల్తీ మద్యం అధికధరకు అమ్మించి రూ.18 వేల కోట్ల ఆదాయం రాబట్టాడు. దశలవారీ మద్యనిషేధం అని చెప్పి మహిళల్ని మోసగించాడు తప్ప, ప్రభుత్వం అమ్మే మద్యం తాగవద్దని కనీసం తన సాక్షి పత్రికలో కూడా ప్రకటన ఇవ్వలేదు. మద్యం ద్వారా సంభవించిన మరణాలన్నీ ప్రభుత్వ హత్యలుగానే పరిగణించాలి. ఆశావర్కర్లు, అంగన్ వాడీ సిబ్బందికి జీతాలు పెంచుతాను, ఔట్ సోర్సింగ్ కార్మికుల్ని రెగ్యులరైజ్ చేస్తానని హామీ ఇచ్చాడు. చివరకు జీతాలు పెంచమని రోడ్లపైకి వచ్చినవారిని తప్పుడు కేసులతో భయభ్రాంతులకు గురిచేశాడు. సీపీఎస్ రద్దు చేస్తానని ఉద్యోగుల్ని, ఉపాధ్యాయుల్ని వంచించాడు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బందిని తీసుకొచ్చి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు విలువ లేకుండా చేశాడు. ఇలాంటి అనేక అంశాలు గవర్నర్ ప్రసంగంలో ఎందుకు లేవో ముఖ్యమంత్రి చెప్పాలి. చెట్లు నరికించి మరీ జనంలోకి రావడానికి జగన్ రెడ్డి ప్రయత్నించడం ఆయనలోని భయానికి సంకేతం కాదా? ఉక్కుపాదంతో ప్రజాగ్రహాన్ని, ప్రజా ఉద్యమాలను అణచివేయడానికి చూస్తున్నాడని గోరంట్ల విమర్శించారు.

రూ.4లక్షల కోట్లు ఎవరికి పంచారో చెప్పాలి ప్రజలకు పంచినట్టు ప్రభుత్వం చెబుతున్న రూ.4లక్షల కోట్లు ఎక్కడ పంచారో, ఎవరికి పంచారో ముఖ్యమంత్రి పూర్తి వివరాలు ప్రజల ముందు ఉంచాలి. తాడేపల్లి ప్యాలెస్ కు ట్రక్కుల కొద్దీ కరెన్సీ చేరింది తప్ప, వాస్తవంలో ప్రజలకు జరిగిన మేలు శూన్యం. ఆఖరికి ముఖ్యమంత్రికి రోజూ చేరే సొమ్ముని లెక్కించలేక టన్నుల్లో లెక్కలేసి తరలిస్తున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల్లో జగన్ రెడ్డి 85 శాతం ఫెయిల్ అయ్యాడు అనేది కాదనలేని వాస్తవం. తన తండ్రి తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీ పథకాన్ని కూడా సమర్థవంతంగా అమలు చేయలేని అసమర్థుడిగా జగన్ రెడ్డి ప్రజల మనసుల్లో నిలిచిపోయాడు. 4,923 మంది యువతకు చంద్రబాబు విదేశీ విద్య పథకం కింద ఆర్థికసాయం అందిస్తే, జగన్ రెడ్డి కేవలం 357 మందికి అరకొరగా ఆర్థిక సాయం అందించాడు. దళితులకు దగా.. బలహీనవర్గాలకు దగా.. మైనారిటీలకు దగా.. మహిళలకు దగా. ఇలాంటి దగాకోరు ప్రభుత్వాన్ని, దగాకోరు ముఖ్యమంత్రిని సాగనంపాల్సిన సమయం వచ్చిందని గోరంట్ల పిలుపుఇచ్చారు.

## పెట్టుబడుల సాధనలో ఘోరంగా విఫలం

వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారమే టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి 40, 969 పరిశ్రమ లు వచ్చాయి. వాటిలో భారీ పరిశ్రమలు 1269 ఉంటే, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు 39,450 ఉన్నాయి. ఐటీ, ఎలక్ట్రానిక్స్ విభాగాలకు సంబంధిం చి 250 వరకు ఉన్నాయి. అలానే టీడీపీ హయాంలో ఐదేళ్లలో విదేశీ పెట్టుబడులు రూ.65,327కోట్లు వచ్చాయి. మెగా, భారీ పరిశ్రమల రాకతో రాష్ట్రంలో రూ.5,47,789 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల వల్ల రూ.5,03,294 కోట్ల పెట్టుబడులు వస్తే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల ద్వారా రూ.1497 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఈ లెక్కలన్నీ వైసీపీ ప్రభుత్వమే గతంలో వెల్లడించింది. ఈ విధంగా పెట్టుబడులు.. పరిశ్రమల ద్వారా టీడీపీ హయాంలో రాష్ట్రంలో మొత్తం 13,88,733 ఉద్యో గాలు వచ్చాయని కూడా వైసీపీ ప్రభుత్వమే చెప్పింది. ఈ లెక్కలన్నీ జిల్లాల వారీగా జగన్ సర్కారే అసెం బ్లీలో వెల్లడించింది.వైసీపీ ప్రభుత్వం రకరకాల విన్యా సాలు చేసినా చివరకు రాష్ట్రానికి సాధించిన పెట్టు బడులు, ఉద్యోగాలు అరకొరే. మొత్తంగా 18 ఎంవో యూలు చేసుకున్న వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో కేవ లం రూ.5,710 కోట్ల పెట్టుబడులతో మాత్రమే పరి శ్రమలను ఏర్పాటు చేయించగలిగింది. తద్వారా వచ్చిన ఉద్యోగాలు కేవలం 9,158 మాత్రమే. పెట్టు బడులు తీసుకురావడంలో, పరిశ్రమలు ఏర్పాటు చేయడంలో జగన్‌రెడ్డి సర్కార్ ఎంత ఘోరంగా విఫ లమైందో చెప్పడానికి ఈ లెక్కలే నిదర్శనమని గోరంట్ల స్పష్టం చేశారు.

# టీడీపీ ఎంపవర్మెంట్ సెంటర్ సహకారంతో గల్ఫ్‌లో 12 మందికి ఉద్యోగాలు

అమరావతి:ఎన్నారై టీడీపీ ఆధ్వర్యంలోని ఎంపవర్మెంట్ సెంటర్ సహకారంతో ఉచితంగా శిక్షణపొందిన 12మంది విద్యార్థులు దుబా య్‌లో ఎలక్ట్రీషియన్లుగా ఉద్యోగాలు పొందారు. వీరికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు చేతుల మీదుగా జాబ్ ఆఫర్ లెటర్స్ పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో అందజేశారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యం లో ఎన్నారై టీడీపీ సహకారంతో పనిచేస్తున్న ఎంపవర్మెంట్ సెంటర్ ఇప్పటికే వేలాది మంది విద్యార్థులకు అనేక విభాగాలలో ఉచితంగా శిక్షణ ఇవ్వడంతో పాటు ఉద్యోగాలు కల్పిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా ఐటిఐ చదివిన 12మంది విద్యార్థులు గత మూడు నెలల కాలంగా టీడీపీ ఎంపవర్మెంట్ సెంటర్లో ఉచితంగా ఎలక్ట్రీషి యన్ విభాగంలో శిక్షణ పొందారు. వీరికి తాజ్ అల్ సఫా టెక్నికల్ సర్వీసెస్ అనే సంస్థ టీడీపీ ఎంపవర్మెంట్ సెంటర్ కార్యాలయాన్ని సందర్శించి ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా ఉద్యోగాలు కల్పిం చింది. ఉద్యోగాలు పొందిన వారిలో సీహెచ్ హరినాథ్ (రాజోలు), టీ.పవన్ కుమార్(మంగళగిరి), వై దశరథ్(మంగళగిరి), ఈ హరీష్ బాబు(గుంటూరు),ఈ గుణశేఖర్(నరసాపురం),ఎండీ ఉస్మాన్‌సోహైల్ (గుంటూరు), ఎం.పృథ్వీరాజ్(తిరువూరు), పి.సాంబ శివరావు (బాపట్ల),ఎస్కే వలి(బాపట్ల),పి.మురళి(చీరాల),ఎస్ అబ్దుల్ సలాముద్దీన్(విజయవాడ), ఎండీ అస్లాం(మంగళగిరి) ఉన్నారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, బ్రాహ్మణ సాధికారత సంస్థ చైర్మన్ కె బుచ్చిరాంప్రసాద్, టీడీపీ ఎంపవర్మెంట్ సెంటర్ ప్రతినిధులు డీవీ రావు, అధికారితో పాటు తాజ్ అల్ సఫా టెక్నికల్ సర్వీసెస్ ఫణికుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# ధరల మోత - పన్నుల వాత

## జగన్ పాలనపై ఎమ్మెల్యేలు గోరంట్ల, నిమ్మల ధ్వజం

- సర్పంచ్‌లపై లాఠీచార్జి దారుణమని ఖండన
- పెరిగిన ధరలతో ప్రజల ఇబ్బందులపై చర్చిద్దామంటే సస్పెండ్ చేశారని ఆగ్రహం
- సీఎం మాటే వేదంలా స్పీకర్ నడుచుకుంటున్నారని విమర్శ
- జగన్‌ను ప్రజలు రాష్ట్రం నుండే సస్పెండ్ చేస్తారని హెచ్చరిక

అమరావతి: ప్రజలు ఎన్నుకున్న సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలను ఉత్సవ విగ్రహాలుగా మార్చిన జగన్‌రెడ్డి, పెత్తనమంతా వాలంటీర్లు, సచివాలయ సిబ్బందికి అప్పగించి స్థానిక సంస్థల్ని నిర్వీర్యం చేశాడని టీడీపీ ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, నిమ్మల రామానాయుడు విమర్శించారు. అరెస్ట్ చేసిన సర్పంచ్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయించి, వారికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నుకున్న ప్రజలకు సమాధానం చెప్పలేకే,పల్లెల్ని అభివృద్ధి చేయలేకపోతున్నామన్న బాధతోనే అధికారపార్టీ సర్పంచ్‌లు కూడా ముఖ్యమంత్రికి ఎదురు తిరిగారన్నారు. ఆకాశాన్ని అంటుతున్న నిత్యావసరాల ధరలపై సభలో చర్చ చేపడితే తన బాగోతం బయటపడుతుందన్న భయంతోనే ముఖ్యమంత్రి టీడీపీ సభ్యుల్ని సస్పెండ్ చేయించాడని మండిపడ్డారు. స్పీకర్ వెన్నెముక లేకుండా వ్యవహరిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా ముఖ్యమంత్రి చెప్పిందే తనకు వేదం అన్నట్టుగా సభను నడుపుతున్నాడు.. ప్రజలకోసం గొంతెత్తిన టీడీపీ సభ్యుల్ని అన్యాయంగా సస్పెండ్‌చేసిన ఈ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని ప్రజలు రాష్ట్రం నుంచే సస్పెండ్ చేసే రోజు దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు. శాసనసభ నుంచి సస్పెండ్ అయిన అనంతరం మంగళవారం గోరంట్ల, నిమ్మల మీడియాతో మాట్లాడారు.

### ధరలు, పన్నుల భారంతో జనం విలవిల

తొలుత గోరంట్ల మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పెరిగిన నిత్యావసరాల ధరలు, పెట్రోల్ డీజిల్ ధరలు, పెంచిన ఆర్టీసీ, విద్యుత్ ఛార్జీలు, ప్రభుత్వం వేస్తున్న వివిధ రకాల పన్నులతో ప్రజలు అల్లాడిపోతున్నారని విమర్శించారు. మరోపక్క ఈ ముఖ్యమంత్రి స్థానిక సంస్థల్ని నిర్వీర్యం చేసి, సర్పంచ్‌లు..ఎంపీటీసీలు..జడ్పీటీసీలను ఉత్సవ విగ్రహాలుగా మార్చాడు. స్థానిక సంస్థల అభివృద్ధికి 14, 15వ ఆర్థిక సంఘం కేటాయించిన నిధుల్ని కూడా ఈ ప్రభుత్వం దుర్వినియోగం చేసిందన్నారు.

### వేలకోట్లను రాష్ట్ర ఖజానాకు మళ్లించాడు

కేంద్రం చేసిన చట్టం ప్రకారం ప్రభుత్వం ఇచ్చే నిధులు పంచాయతీలకు వెళ్లాలి. కానీ జగన్‌రెడ్డి తన మూర్ఖత్వం, మొండితనంతో కేంద్ర ప్రభుత్వ చట్టాలు కూడా తుంగలో తొక్కి స్థానిక సంస్థలకు దక్కాల్సిన వేలకోట్ల రూపాయలను రాష్ట్రప్రభుత్వ ఖజానాకు జమ చేయించాడు. అమృత్ పథకం, జల్ జీవన్ మిషన్‌కు కేటాయించిన నిధులు ఏమయ్యాయో కూడా తెలియదు. కేంద్రప్రభుత్వం మంజూరుచేసిన నిధులకు ఇవ్వాల్సిన మ్యాచింగ్ గ్రాంట్ నిధులుకూడా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదు. ప్రజలు ఎన్నుకున్న సర్పంచ్‌లు చివరకు తమ పంచాయతీలకు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ప్రజలకు సమాధానం చెప్పుకోలేక ప్రభుత్వంపై ఎదురుతిరిగారు. స్థానిక సంస్థలకు ఎన్నికైన వారిలో 90శాతం వైసీపీకి చెందినవారే. అయినా కూడా జగన్ రెడ్డి వారికి నిధులు ఇవ్వకుండా వాలంటీర్లతో పెత్తనం చేయిస్తూ,పంచాయతీల్లో ఎలాంటి అభివృద్ధికి ఆస్కారం లేకుండా చేశాడు. ఆఖరికి బ్లీచింగ్ చల్లడానికి కూడా నిధులు లేక సర్పంచ్‌లు ఏమిటి మాకీ ఖర్మ అనుకునే పరిస్థితి తీసుకొచ్చాడని గోరంట్ల విమర్శించారు.

### లాఠీఛార్జ్ అమానుషం, అన్యాయం

తమకు న్యాయం చేయమని సర్పంచ్‌లు ఆందోళనకు దిగితే వారిపై పోలీసులతో లాఠీఛార్జ్ చేయించి పోలీస్‌స్టేషన్లకు తరలించడం అమానుషం, అన్యాయం. ప్రజలకు సేవ చేయడానికి ఉద్దేశించిన వాలంటీర్ వ్యవస్థను జగన్ రెడ్డి, తన పార్టీ అనుబంధ విభాగంగా మార్చాడు. వైసీపీ సభలకు జనం రాకపోతే వాలంటీర్లతో బెదిరించి తీసుకొస్తున్నారు. వాలంటీర్లతో పాటు, ఆశావర్కర్లు, అంగన్వాడీ సిబ్బందిని కూడా ముఖ్యమంత్రి ప్రజల్ని తరలించడానికే వినియోగిస్తున్నా డు. రాష్ట్ర పంచాయతీరాజ్ సంఘం, మున్సిపల్ సం ఘాలు నెలల నుంచీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్య మిస్తున్నాయి. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీల సమస్యలతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న అతి ప్రధానమైన ధరల పెరుగుదల సమస్యలపై మాట్లాడకుండా మమ్మల్ని సభలో అడ్డుకుంటారా అని గోరంట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ఎన్నాళ్లు మా గొంతులు నొక్కేస్తారు?

జగన్మోహన్‌రెడ్డిపాలనలో ప్రతిపక్ష టీడీపీ సభ్యులకు ఎన్నిసార్లు సభలో మాట్లాడే అవకాశమిచ్చారు. ఎంత సమయం ఇచ్చారో ప్రభుత్వం చెప్పాలి. అసెంబ్లీలో మాట్లాడకుండా ఎన్నాళ్లు మా గొంతులు నొక్కేస్తారు? 4 సంవత్సరాల 10నెలల పాలనలో ఎన్ని నిమిషాలు టీడీపీ సభ్యులకు అవకాశమిచ్చారో ముఖ్యమంత్రి చెప్పాలి. శాసనసభ స్పీకర్ వెన్నెముక లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుచుకుంటూ ముఖ్యమంత్రి చెప్పిందే తనకు వేదం అన్నట్టు ప్రవర్తిస్తున్నాడు. రాజ్యాంగం ప్రకారం ప్రతిపక్షాలకు కొన్ని హక్కులుంటాయి. వాటిని కూడా అణచివేస్తారా? అసెంబ్లీ ప్రాంగణంలో ఇన్నివేల మంది పోలీసుల్ని ఎప్పుడైనా చూశామా? ముఖ్యమంత్రి నివాసముండే తాడేపల్లి ప్యాలెస్ నుంచి అసెంబ్లీ వరకు కనీసం 4వేల మంది పోలీసులున్నారు. ఇంత పిరికి సన్నాసి ముఖ్యమంత్రిని, ప్రజలకు భయపడే ముఖ్యమంత్రిని ఇప్పుడే చూస్తున్నాం. ప్రజలకు అంత బ్రహ్మాండంగా సేవలు అందించి, గొప్ప పాలన అందిస్తే ఇన్నివేల మంది పోలీసుల్ని జగన్‌రెడ్డి ఎందుకు కాపలా పెట్టుకుంటున్నాడు? తన సభలు, సమావేశాలకు కూడా ప్రజలు రావడంలేదని గ్రహించే జగన్‌రెడ్డి అధికార యంత్రాంగాన్ని భయపెట్టి, ప్రజల్ని బలవంతంగా రప్పించే ప్రయత్నం చేస్తున్నాడు. ఆఖరికి డబ్బులిచ్చి నా, బిర్యానీలు పెట్టి, మద్యం పంచినా ముఖ్యమంత్రి సభలకు జనం రావడంలేదు. మొన్న జరిగిన ఒక సభకు 5జిల్లాల నుంచి జనాన్ని తరలించారు.కానీ జగన్ ప్రసంగం మొదలయ్యే సమయానికి అక్కడ పట్టుమని 20వేల మంది కూడా లేరు. ప్రజల్లో జగన్‌పై ఎంత వ్యతిరేకత ఉందో ఇక్కడే అర్థమవుతోంది. జగన్‌రెడ్డి తన రాజకీయ పబ్బం కోసమే ఉత్తుత్తి కార్పొరేషన్లు ఏర్పాటుచేసి, నిధులు..విధులు లేకుండా తనకు భజన చేసేవారిని చైర్మన్లుగా నియమించాడని గోరంట్ల విమర్శించారు.



### వెంటనే విడుదల చేసి, క్షమాపణలు చెప్పాలి

రాష్ట్రాన్ని పోలీస్ రాజ్యంగా మార్చి, నియంతృత్వ పోకడలు పోతున్న ఈ ముఖ్య మంత్రికి ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉంది. పవిత్రమైన చట్టసభల్ని నిర్వీర్యం చేసి, ప్రజాప్రతినిధులకు గౌరవం లేకుండా చేశాడు. అరెస్ట్ చేసిన సర్పంచ్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయించి, వారికి బహిరంగ క్షమాపణలు చెప్పాలి. వారికి కేటాయించాల్సిన నిధులు ఇచ్చి, గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి సహకరించాలి. ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లకు ప్రభుత్వమే తగిన రక్షణ కల్పించాలి. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థతో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఎందుకూ పనికిరాని వారిగా మారిపోయారు. స్థానిక సంస్థల్లో ఖాళీ అయిన స్థానాల్లో ముఖ్యమంత్రి ఎందుకు ఎన్నికలు నిర్వహించడు? ఓటమి భయంతోనే ఎన్నికల గురించి ఆలోచించడం లేదు. ఈ దుర్మార్గపు ముఖ్యమంత్రి రాక్షస పాలన అంతం అయితేనే స్థానిక సంస్థలకు మరలా మంచిరోజులు వస్తాయి. సహకార రంగాన్ని కూడా సర్వనాశనం చేసిన ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలిచిపోతాడని గోరంట్ల దుయ్యబట్టారు.

### సర్పంచ్‌ల పోరాటానికి మద్దతు

సభ నుంచి మమ్మల్ని సస్పెండ్ చేసినంత మాత్రాన ప్రజలకోసం పోరాడుతున్న మా గొంతు నొక్కలేరని ముఖ్యమంత్రి తెలుసుకోవాలి.ప్రజల మధ్యకు వెళ్లి,ప్రజా పోరాటంతోనే వైసీపీ ప్రభుత్వానికి బుద్ధిచెబుతాం. సర్పంచ్‌ల పోరాటానికి టీడీపీ పూర్తి మద్దతు ఇస్తుంది. అలానే ఆశావర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు న్యాయం జరిగేవరకు వారికి మా మద్దతు ఉంటుందని బుచ్చయ్య చౌదరి స్పష్టం చేశారు.

## ఏం కొనేట్టు లేదు.. తినేట్టు లేదు: నిమ్మల



నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ ఆకాశాన్ని అంటిన నిత్యావసర ధరలు, పెరిగిన పన్నులు, ప్రభుత్వం పెంచిన వివిధ రకాల ఛార్జీలపై చర్చ చేపట్టాలని కోరుతూ తెలుగుదేశంపార్టీ తరుపున ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని స్పీకర్ తిరస్కరించారు. మహిళలు, పేదల పక్షాన టీడీపీ సభ్యులు మాట్లాడకూడదు అన్న దురుద్దేశంతోనే మమ్మల్ని సభ నుంచి సస్పెండ్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏం కొనేట్టు లేదు.. తినేట్టు లేదు అనే సినిమా పాట ప్రస్తుతం పేదల బతుకులకు సరిగ్గా సరిపోతుంది. ధరల మోత - పన్నుల వాత ఇదే జగన్‌రెడ్డి మార్క్ పాలన. టీడీపీ ప్రభుత్వంలో లీటర్ పెట్రోల్ రూ.72లు ఉంటే, ఇప్పుడు రూ.112 అయింది. లీటర్ డీజిల్ అప్పుడు రూ.69లు ఉంటే, ఇప్పుడు రూ.99కి పెరిగింది. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచింది కేంద్ర ప్రభుత్వమని జగన్ సర్కార్ తప్పించుకునే ప్రయత్నం చేస్తోంది. రాష్ట్రప్రభుత్వ వాటాగా ఉన్న ట్యాక్స్‌లను 32శాతం నుంచి 35శాతానికి పెంచింది జగన్‌రెడ్డే. రాష్ట్రంలో పెంచిన పన్నుల వల్లే ఇతర రాష్ట్రాలతో పోలిస్తే లీటర్‌పై రూ.8 నుంచి రూ.10లు అదనపు భారం ఇక్కడి ప్రజలపై పడుతోంది. టీడీపీ ప్రభుత్వంలో కేజీ బియ్యం రూ.40లు ఉంటే, ఇప్పుడు రూ.55 ఉంది. కందిపప్పు గతంలో రూ.80లు ఉంటే, ఇప్పుడు రూ.120కి పెరిగింది. కేజీ చింతపండు టీడీపీ ప్రభుత్వంలో రూ.120లు అమ్మితే, ఇప్పుడు రూ.240లకు పెరిగింది. ఇలా పంచదార, వంటనూనె, ఇతర పప్పుల ధరలు పెరిగాయి. చంద్రబాబు హయాంలో గ్యాస్ సిలిండర్ ధర రూ.600లు ఉంటే, ఇప్పుడు రూ.1200లకు ఎగబాకింది. పెరిగిన గ్యాస్ ధరలతో మహిళలు మరలా కట్టెలపొయ్యిలను నమ్ముకుంటున్నారు.కరెంట్ బిల్లుల్ని జగన్‌రెడ్డి 9సార్లు పెంచాడు.గతంలో రూ.200లు వచ్చే కరెంట్ బిల్లు ఇప్పుడు తక్కువలో తక్కువగా రూ.1000లు వస్తోంది. మద్యాన్ని నిషేధిస్తానని చెప్పి మహిళలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి, కల్తీ మద్యం అధికధరకు అమ్ముతూ పేదల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాడు. క్వార్టర్ నాసిరకం మద్యాన్ని రూ.200లకు అమ్మిస్తున్నాడు. ఇవన్నీ చాలవన్నట్టు ఆస్తిపన్ను, నీటిపన్ను, మరుగుదొడ్లపై పన్ను అంటూ ఆఖరికి చెత్తపై కూడా పన్నులు వేసిన ఈ ప్రభుత్వం చెత్త ప్రభుత్వంగా పేరు పొందింది. రేషన్ దుకాణాల్లో బియ్యం తప్ప మరేమీ పేదలకు ఇవ్వడం లేదు. కొన్ని చోట్ల ఆ బియ్యం కూడా సరిగా ఇవ్వడం లేదు.

గతంలో చంద్రబాబుహయాంలో రేషన్‌దుకాణాల్లో బియ్యంతో పాటు, కందిపప్పు, పంచదార, నూనె ప్యాకెట్, చింతపండు, బెల్లం వంటి 6 రకాల సరుకుల్ని సగం ధరకు అందించారు. 5ఏళ్ల జగన్‌రెడ్డి పాలనలో నలుగురు సభ్యులున్న కుటుంబం కేవలం నిత్యావసరాలకే నెలకు రూ.7నుంచి రూ.8 వేలు ఖర్చు చేయాల్సిన దుస్థితి దాపురించింది. అదే కుటుంబం టీడీపీ ప్రభుత్వంలో నిత్యావసరాలకు రూ.2వేలు మాత్రమే వెచ్చించింది. రూ.5వేలు నిత్యావసరాలకే అదనంగా ఖర్చుచేయడం అంటే సంవత్సరానికి రూ.60 వేల కష్టార్జితాన్ని ఒక్కోకుటుంబం కోల్పోతోంది. ఇంత ముఖ్యమైన అంశంపై చర్చకు టీడీపీ సభ్యులు పట్టుబడితే, వాస్తవాలు ప్రజలకు తెలియకూడదన్న దురుద్దేశంతో, కుట్రతోనే చర్చ చేపట్టకుండా మమ్మల్ని అన్యాయంగా సస్పెండ్‌చేశారు. ఈ దుర్మా ర్గపు ప్రభుత్వాన్ని రాబోయే రోజుల్లో ప్రజలు శాశ్వతంగా రాష్ట్రం నుంచి సస్పెండ్ చేయడానికి సిద్ధంగా ఉన్నారని రామానాయుడు హెచ్చరించారు.

## మంగళగిరి చేనేత చీరలో అమ్మ మరింత అందంగా ఉంది కదూ!

టీడీపీ అధినేత నారా చంద్రబాబు సతీమణి భువనేశ్వరి మంగళగిరి నియోజకవర్గంలో పర్యటించటం పట్ల తనయుడు లోకేష్ ఆనందంతో స్పందించారు. మంగళగిరి చేనేత చీరలో అమ్మ మరింత అందంగా ఉంది కదూ అంటూ ట్వీట్ చేశారు. ఒక్కో పోగు జత చేసి అద్భుతాన్ని సృష్టించే మంగళగిరి చేనేత కళాకారులకు హ్యాట్సాఫ్ అంటూ ట్వీట్‌లో పేర్కొన్నారు.



## అమరావతిని చంపేసి.. అసెంబ్లీలో మొసలి కన్నీరు

### జగన్‌కు లోకేష్ చురకలు

తల్లిదండ్రులని చంపేసిన ముద్దాయి.. తాను అనాథనని, కరుణ చూపండి అని జడ్జి గారిని వేడుకున్నాడట! సేమ్ టు సేమ్ ఇలాగే ఉంది జగన్ తీరు అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎక్స్ వేదికగా ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్ పాలిట కల్పవృక్షం లాంటి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ ప్రజా రాజధాని అమరావతిని అంతం చేసి.. ఇప్పుడు ఏపీకి హైదరాబాద్, చెన్నై, బెంగళూరు లాంటి పవర్ హౌస్ కావాలంటూ అసెంబ్లీలో మొసలి కన్నీరు కారుస్తున్నాడు అని జగన్‌కు చురకలు వేశారు.



# జగన్ కనుసన్నల్లోనే ఎర్రచందనం స్మగ్లింగ్

- రాయలసీమ కేంద్రంగా వైసీపీ ఎర్రచందనం మాఫియా
- దీని వెనుక మంత్రి పెద్దిరెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి, వారి అనుచరులే
- చిత్తూరు వైసీపీ అభ్యర్థి విజయానందరెడ్డికి తెలియకుండా ఒక్క చెట్టుని కూడా నరకలేరు
- అన్నమయ్య జిల్లాలో పోలీసుల్ని ఢీకొట్టి పారిపోయిన వాహనం వైసీపీ నాయకుడు గజ్జల శ్రీనివాసరెడ్డిదే
- ఒక కానిస్టేబుల్ మరణించినా డీజీపీలో చలనం లేదు.
- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి విమర్శ

అమరావతి: రాష్ట్రంలో శాంతిభద్రతలు అధ్వాన్నంగా తయారయ్యాయని, జగన్‌రెడ్డి పాలనలో పోలీసుల సహాయ సహకారాలతోనే దోపిడీలు,దౌర్జన్యాలు, స్మగ్లింగ్‌లు జరుగుతున్నాయని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లా కేవీపల్లి మండలంలో ఎర్రచందనం స్మగ్లర్లను పట్టుకోవడానికి ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద అధికారపార్టీకి చెందిన స్మగ్లర్లు బొలేరో వాహనంతో తమను అడ్డుకున్న పోలీసుల్ని గుద్దేసి పారిపోయారని, ఈ ఘటనలో నలుగురు పోలీసులకు తీవ్రగాయాలైతే, గణేశ్ అనే కానిస్టేబుల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడని, ఇంత దారుణం జరిగినా అన్నమయ్య జిల్లా పోలీస్ యంత్రాంగం, రాష్ట్ర డీజీపీ స్పందించకపోవడం దారుణమని ఆయన విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నలుగురు పోలీసుల్ని గుద్దేసిన వ్యక్తుల్ని, వాహనాన్ని సాటి పోలీసులు ఇప్పటికీ గుర్తించలేదంటే ఏమనాలి? ఒక కానిస్టేబుల్ మరణానికి కారణమైన ఎర్రచందనం స్మగ్లర్లను అదుపులోకి తీసుకోలేని దుస్థితిలో పోలీస్ యంత్రాంగం ఉందంటే, రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎలా ఉన్నాయో ప్రజలే ఆలోచించాలి. రాయలసీమ ప్రాంతంలోని ఎర్ర చందనాన్ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైసీపీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, చిత్తూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త విజయానంద రెడ్డే దోచేస్తున్నారు. వారి కనుసన్నల్లోనే ఎర్రచందనం స్మగ్లర్లు విలువైన ప్రకృతి సంపదను ఇతర రాష్ట్రాలకు, విదేశాలకు తరలిస్తున్నారు. రాష్ట్రంలోని ఎర్రచందనాన్ని కాపాడుకోవాలంటే వచ్చే ఎన్నికల్లో రాయలసీమలో పోటీచేసే వైసీపీ అభ్యర్థులు ఎవరినీ సీమ ప్రజలు గెలిపించకూడదు. ఒకవేళ ఎవరైనా ఒకరిద్దరు గెలిచినా, ఎర్రచందనం స్మగ్లింగ్ కు ప్రజలు తమకు లైసెన్స్ ఇచ్చారనే వారంతా భావిస్తారని రామ్ గోపాల్ రెడ్డి అన్నారు.

### ముఖ్యమంత్రి తక్షణమే స్పందించాలి

ఎర్రచందనం స్మగ్లర్లు పోలీసులపై హత్యాయత్నం చేసి తప్పించుకున్న ఘటనపై ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తక్షణమే స్పందించాలి. పోలీసుల్ని ఢీకొట్టిన బొలేరో వాహనం చిత్తూరు జిల్లాలోని కేవీపల్లి వైసీపీ జడ్పీటీసీ భర్త గజ్జల శ్రీనివాసరెడ్డిదని ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎవరిని అడిగినా చెబుతారు. వాహనం ఎవరిదో తెలిసినా పోలీసులు ఆ దిశగా ఎందుకు విచారణ చేపట్టలేదు. టీడీపీ అధికారంలోకి రాగానే స్మగ్లింగ్‌లో భాగంగా జరిగిన ఈ దుస్సంఘటనపై లోతైన విచారణ జరిపించి, ఎర్రచందనం అక్రమార్కుల్ని కఠినంగా శిక్షిస్తాం. స్మగ్లర్ల దాడిలో మరణించిన కానిస్టేబుల్ కురవ గణేశ్ కుటుంబాన్ని ముఖ్యమంత్రి ఆదుకోవాలి. నిన్నటివరకు చిత్తూరు జిల్లా ఎస్పీగా పనిచేసిన రిషాంత్ రెడ్డిని, ఎర్రచందనం స్మగ్లర్లను కట్టడిచేయడానికి ఉద్దేశించిన ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందానికి ప్రత్యేకాధికారిగా నియమించారు. ఆయన అక్కడే ఉంటూ కూడా ఎర్రచందనం స్మగ్లర్లను కట్టడిచేయలేకపోయాడంటే ఏమనాలని రామ్ గోపాల్‌రెడ్డి ప్రశ్నించారు.



### స్మగ్లింగ్ ద్వారా కొల్లగొట్టిన సొమ్ముతోనే..

ఉమ్మడి కడప, ఉమ్మడి చిత్తూరు జిల్లాల్లో ఎర్ర చందనం కొల్లగొట్టడం ద్వారావచ్చే డబ్బుతో కోటీశ్వరులైన వారినే జగన్మోహన్‌రెడ్డి వైసీపీ అభ్యర్థులుగా ప్రకటిస్తున్నాడు. చిత్తూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థిగా జగన్‌ఇటీవల నియమించిన విజయానందరెడ్డిపై అనేక కేసులున్నాయి.అతని నేరచరిత్ర స్థానిక ప్రజలకు బాగా తెలుసు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైసీపీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రధాన అనుచరులైన కూరపర్తి మహేందర్‌రెడ్డి (ఈయన భార్య చినగొట్టి పల్లి మండల వైసీపీ జడ్పీటీసీ), చీకంపల్లి నాగేశ్వర్‌రెడ్డి, గజ్జల శ్రీనివాసరెడ్డిల నాయకత్వంలోనే ఉమ్మడి చిత్తూరు, ఉమ్మడి కడప జిల్లాల్లో ఎర్రచందనం దోపిడీ జరుగుతోంది. ఆరెండు జిల్లాల్లో ఎక్కడ ఎవరు ఎర్ర చందనం చెట్లు కొట్టినా, ఆ దుంగలు చివరికి విజయా నందరెడ్డి వద్దకే చేరాలి. ఆయనే ఎర్రచందనం దుంగలు కొని, విదేశాలకు తరలిస్తుంటాడు. ఎర్రచందనం స్మగ్లింగ్ ద్వారా వచ్చే డబ్బుని విజయానందరెడ్డి.. మంత్రి పెద్దిరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిల ద్వారా జగన్‌రెడ్డికి చేరవేస్తున్నాడు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులకు డబ్బులు ఖర్చుపెట్టాలనే నిబంధన ప్రకారమే జగన్‌రెడ్డి, చిత్తూరు వైసీపీ అభ్యర్థిగా విజయానందరెడ్డిని నియమించాడు. 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లోనే కొందరు వైసీపీ అభ్యర్థులకు విజయానందరెడ్డి డబ్బు సమకూర్చాడని అప్పట్లో ఆరోపణలు వచ్చాయని రామ్ గోపాల్‌రెడ్డి ఆరోపించారు.

### ఎందరిని జైళ్లకు పంపారో డీజీపీ చెప్పాలి

గతంలో చిన్నాచితకా స్మగర్లుగా ఉన్నవాళ్లు జగన్ అధికారంలోకి రాగానే బడా స్మగర్లుగా మారారు. ఎర్ర చందనం స్మగ్లింగ్ ద్వారా సంపాదించిన డబ్బుతోనే కొంతమంది స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి పదవులు చేపట్టారు. మరికొందరు నామినేటెడ్ పదవులు చేపట్టారు. ఆ కోవలోనే వైసీపీ ప్రభుత్వం విజయానందరెడ్డికి ఏపీఎస్‌ఆర్టీసీ చైర్మన్ పదవి కట్టబెట్టింది. పోలీస్, అటవీశాఖ, ఇతర శాఖల అధికారులు, సిబ్బందిని తమ కనుసన్నల్లో ఉంచుకున్న వైసీపీ ఎర్రచందనం స్మగ్లర్లు నిత్యం వేల టన్నుల ఎర్రచందనాన్ని విదేశాలకు తరలిస్తున్నారు.

గతంలో తమిళనాడు, కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ స్మగ్లింగ్ చేసేవారు. ఇప్పుడు మాత్రం స్థానిక వైసీపీ నాయకులే బడా స్మగర్లుగా మారారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన ప్పటినుంచీ రాష్ట్రవ్యాప్తంగా ఎర్రచందనం అక్రమ రవా ణాపై ఎన్ని కేసులు నమోదయ్యాయో, ఎంతమందిని అరెస్ట్ చేసి, జైళ్లకు పంపించారో డీజీపీ బహిర్గతం చేయాలని రామ్ గోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## ప్రజలే ఆలోచించాలి

దోపిడీలు, దుర్మార్గాలు, దారుణాలకు పాల్పడే వారినే జగన్‌రెడ్డి వైసీపీ అభ్యర్థులుగా ప్రకటిస్తూ, ఎస్సీలు, బీసీలకు టిక్కెట్లు ఇస్తున్నానంటూ ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడు. తెలుగుదేశం హయాంలో ఎర్రచందనం చెట్లను చంద్రబాబు కంటికి రెప్పలా కాపాడితే నేడు ఎర్రచందనం చెట్లు కంటికి కూడా కనిపించకుండా వైసీపీ నేతలు కొల్లగొట్టేస్తున్నారు. తమ స్మగ్లింగ్‌కు అడ్డొచ్చిన వారిని ఏమాత్రం ఆలోచించకుండా అంతమొందిస్తున్నారు. వైసీపీ నేతల స్మగ్లింగ్ కు ఎవరు అడ్డొచ్చినా సరే క్రూరంగా చంపేస్తున్నారు. ఎర్రచందనం మాఫియాకు అడ్డొచ్చారని పోలీసుల్నే చంపేస్తున్నారంటే ఇక వైసీపీ నేతల స్మగ్లింగ్ మాఫియాను అడ్డుకునే దెవరు? ప్రకృతి సంపదకు, ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించేది ఎవరు? జగన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి అండదండలతోనే రాయలసీమలో ఎర్రచందనం మాఫియా రెచ్చిపోతోంది.వైసీపీ నేతలు మూడున్నరేళ్లలో రూ.10లక్షల కోట్ల విలువైన 3లక్షల టన్నుల ఎర్ర చందనాన్ని విదేశాలకు తరలించారు. మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కనుసన్నల్లో చిత్తూరు జిల్లాపరిధిలోని శేషాచలం అడవుల్లోని విలువైన ఎర్రచందనం సముద్ర మార్గాన విదేశాలకు తరలిపోతోంది. ఎర్రచందనం స్మగ్లర్లకు అవసరమైన డబ్బు, మనుషుల్ని, వాహనాల్ని సమకూర్చేది వైసీపీ నేతలే. వైసీపీ నేతల కనుసన్నల్లో నిత్యం టన్నుల కొద్దీ ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తున్నా పోలీస్ వ్యవస్థ చూసీ చూడనట్లు వ్యవహరిస్తోందని రామ్ గోపాల్‌రెడ్డి దుయ్యబట్టారు.

---

## ఎస్సీ, ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలపై సైతం
# జగన్‌రెడ్డి బొమ్మ తన వేసుకోవడం నీచం

- జగన్‌రెడ్డి మానసిక వ్యాధితో బాధపడుతున్నారు
- ఆయన విపరీత దోరణులకు ఇదే కారణం
- టీడీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొట్టిముక్కల విమర్శ



అమరావతి: జగన్‌రెడ్డి ఒక రకమైన మానసిక వ్యాధితో భాదపడుతున్నారని.. అందుకే ప్రతీ దానిపై తన పేరు, బొమ్మ పెట్టుకోవాలని చూస్తున్నాడని తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొట్టిముక్కల కోటేశ్వర్‌రావు అన్నారు. ఎస్సీ, ఎస్టీ కులధృవీకరణ పత్రాలపై జగన్‌రెడ్డి బొమ్మ వేసుకోవడం, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరుతో ఉన్న విదేశీవిద్య పథకానికి అంబేద్కర్ పేరు తొలగించి తన పేరు తగిలించుకోవడం జగన్‌రెడ్డి నార్సిసిస్టిక్ పర్సనాలిటీ డిజార్డర్ రుగ్మతకు పరాకాష్ట అని ఒక ప్రకటనలో గొట్టిముక్కల తెలిపారు. జగన్‌రెడ్డి లాంటి నార్సిస్టు వ్యాధిగ్రస్తుడు ప్రపంచంలో లేడు. నార్సిసిస్టిక్ వ్యాధిని తెలుగులో చెప్పాలంటే 'అహంకార వ్యక్తిత్వ క్రమరాహిత్యం' అని చెప్పొచ్చు. ఈ జబ్బు ఉన్న వాళ్లు తమను తామే అమితంగా ప్రేమించుకుంటారు. ప్రతీదాంట్లో తామే ఉండాలని, ప్రతి ఒక్కరు తమ పేరే తలచుకోవాలని, తమనే అందరూ చూడాలని... అలా అందరూ చూస్తుంటే అది విని అంతర్గతంగా, బాహ్యంగా అమితానందం పొందుతూ తీవ్ర ఉద్వేగ స్థితిలో కొట్టుమిట్టాడుతుంటారు. వీళ్లు ఎక్కువగా తమ నివాసం వదలకుండా 24 గంటలు అద్దం ముందు కూర్చుని వారిని వారే లవ్ చేసుకుంటారు. ఈ లక్షణాలు ఉండబట్టే జగన్‌రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ వదలి బయటకు రావడం లేదు. ఇప్పటికే రాష్ట్రంలోని ప్రతీ సంక్షేమ పథకానికి తన పేరు తగిలించుకుంటూ ఉద్వేగభరితుడై కొట్టుమిట్టాడుతున్నాడు. ఇప్పుడు తాజాగా ఎస్సీ, ఎస్టీ కులధృవీకరణ పత్రాలపై తన బొమ్మ వేసుకున్నాడు. దేశానికి రాజ్యాంగం రచించిన అంబేద్కర్ కంటే జగన్ రెడ్డి గొప్పవాడా? సంక్షేమ పథకాలకు మహానుభావులు పేర్లు, స్వాతంత్ర్య సమరయోధులు, సంఘసంస్కర్తల పేర్లు ఉండాలనుకుంటారు. కానీ, జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రతీ పథకానికి ఆయన పేరు పెట్టుకున్నాడు. జగనన్న విద్యా దీవెన, జగనన్న విద్యా కానుక, జగనన్న చేదోడు, జగనన్న పచ్చతోరణం...ఇలా అనేక పథకాలకు తన పేరు పెట్టుకున్నాడు. ఈ జబ్బు ముదిరే కొద్దీ కరెన్సీ నోట్లపై తన బొమ్మ, తన పేరు ముద్రించాలని అడిగే ప్రమాదం ఉంది. రాష్ట్రానికి జగనన్న ఆంధ్రప్రదేశ్ అని పేరు మార్చినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఈ జబ్బుకి మందులు లేవు. ఈ జబ్బు ఉన్న వాళ్లను సమాజానికి ఎంత దూరంగా ఉంచితే అంత మంచిది. కాబట్టి వీళ్లందరికి శ్రీకృష్ణ జన్మస్థలమే సరైన నివాసస్థలం... కాబట్టి జగన్ రెడ్డి శ్రేయస్సు దృష్ట్యా రాష్ట్ర ప్రజలు రాబోయే ఎన్నికల్లో చిత్తుగా ఓడించి ఆయన ఆరోగ్యాన్ని, ఈ రాష్ట్రాన్ని కాపాడాలని గొట్టిముక్కల పిలుపుఇచ్చారు.

---

## అబద్ధాల్లో జగన్‌ను మించినోడు ఉండడు: దూళిపాళ్ల

అసెంబ్లీలో జగన్ చేసిన ప్రసంగంపై టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. కన్నార్పకుండా వైఎస్ జగన్ లా అబద్ధాలు చెప్పేవాడు ఈ దేశంలో పుట్టలేదు. పుట్టబోడు. ఈ రోజు అసెంబ్లీలో అప్పులు, సంక్షేమంపై సీఎం ప్రవచనాలతో నిజం నివ్వెరపోయింది. సంపద సృష్టికి తెలంగాణకు హైదరాబాద్ ఉన్నట్లు... మన రాష్ట్రానికి ఎకనమిక్ పవర్ హౌస్ లాంటి నగరం ఉండాలన్న జగన్....మరి అమరావతిని ఎందుకు విధ్వంసం చేశాడో చెప్పగలడా అని ధూళిపాళ్ల నిలదీశారు.

## అజిత్ వర్గానిదే అసలైన ఎన్సీపీ
## శరద్ పవార్‌కు ఈసీ షాక్

ఢిల్లీ: ఎన్సీపీ చీలిక వర్గమైన అజిత్ పవార్ వర్గానిదే అసలైన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్సీపీ) అని ఎన్నికల సంఘం తెలిపింది. ఆ పార్టీ గుర్తు అయిన గడియారం గుర్తు కూడా అజిత్ వర్గానికే చెందుతుందని తెలిపింది. ఈమేరకు మంగళవారం తన నిర్ణయాన్ని వెల్లడించింది. శాసనసభలో అజిత్ పవార్ వర్గానికి అత్యధికంగా 53 మంది ఎమ్మెల్యేలు ఉండడంతో ఆ గ్రూపును ఎన్సీపీగా గుర్తించింది. రానున్న రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో శరద్ పవార్ గ్రూపు తన పార్టీ పేరు, పార్టీ గుర్తును ఫిబ్రవరి 7 మధ్యాహ్నం 3 గంటలలోపు తెలపాలని ఎన్నికల సంఘం కోరింది. త్వరలో లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ నిర్ణయం శరద్ పవార్ గ్రూపుకు పెద్ద ఎదురుదెబ్బ కానుంది. గత ఏడాది అజిత్ పవార్ ఎన్సీపీ నుండి చీలిపోయి మెజార్టీ ఎమ్మెల్యేలను తీసుకొని శిందే-బిజెపి ప్రభుత్వానికి మద్దతు నిచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆ సర్కార్‌లో అజిత్ పవార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన వర్గానికి చెందిన కొందరు ఎమ్మెల్యేలూ మంత్రులు అయ్యారు. అజిత్ పవార్ పార్టీని చీల్చిన తర్వాత శరద్ పవార్ క్రమక్రమంగా ఎమ్మెల్యేలపై పట్టు కోల్పోయారు. ప్రస్తుతానికి ఆయన నియంత్రణలో 12 మంది ఎమ్మెల్యేలే ఉన్నారని సమాచారం.

చైతన్యరథం

## సర్పంచ్‌లపై విరిగిన లాఠీ

### అసెంబ్లీ పరిసరాల్లో ఉద్రిక్తత

- సమస్యల పరిష్కారం కోసం 'చలో అసెంబ్లీ'కి పిలుపు
- ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
- సర్పంచ్‌లను కొట్టుకుంటూ ఈడ్చుకెళ్లి బస్సుల్లో పడేసిన పోలీసులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంఘం, పంచాయతీరాజ్ అధ్వర్యంలో పిలుపునిచ్చిన 'చలో అసెంబ్లీ' ఉద్రిక్తంగా మారింది. పోలీసులను తప్పించుకుని మంగళ వారం ఉదయం అసెంబ్లీ పరిసరాలకు వచ్చిన సర్పంచులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ డిమాండ్లు నెరవేర్చాలంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. దారిమళ్లించిన ఆర్థికసంఘం నిధులను సర్పంచుల ఖాతాల్లో వేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ పరి సరాల్లోకి చొచ్చుకొచ్చిన సర్పంచులపై పోలీసులు లాఠీలు ఝుళిపించారు. వారిని ఈడ్చుకెళ్లి బస్సుల్లో పడేశారు. ఈ ఘటనలో పలువురు సర్పంచులు గాయపడ్డారు. అసెంబ్లీ ముట్టడికి సర్పంచ్‌లు యత్నించారు.

పోలీసుల కళ్లుగప్పి అసెంబ్లీ పరిసరాల వరకూ సర్పంచ్‌లు దూసుకొచ్చారు. కొందరు సర్పంచ్‌లను వైసీపీ రెబల్ ఎమ్మెల్యేలు తమ కార్లలో తీసుకొచ్చి అసెంబ్లీ బయట విడిచిపెట్టారు. ఆ ఎమ్మెల్యేల కార్లు పోలీసులు తనిఖీ చేయకపోవడంతో అసెంబ్లీ పరిసరాల వరకూ సర్పంచ్‌లు రాగలిగినట్లు తెలుస్తోంది. మరికొందరు సర్పంచ్‌లు తెలుగుదేశం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కార్లలో వచ్చారు. ఈ క్రమంలో అసెంబ్లీకి వెళ్లే మార్గం వద్ద సర్పంచ్‌లను పోలీసులు అడ్డుకున్నారు.

తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సర్పంచ్‌ల నినాదాలుచేశారు. ఆర్థిక సంఘం నిధులను ప్రభుత్వం దారిమళ్లించిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఆ నిధులను సర్పంచుల ఖాతాల్లో వేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ నిధులను చట్టప్రకారం పంచాయతీలకు ఇవ్వాలని కోరారు. నిరసనకు వచ్చిన సర్పంచ్‌లను పోలీసులు నిర్దాక్షిణ్యంగా ఈడ్చిపాడేశారు. లాఠీలతో కొడుతూ ఈడ్చుకెళ్లి బస్సుల్లో పడేశారు. ఈ ఘటనలో పలువురు సర్పంచులకు తీవ్ర గాయాలయ్యాయి. అంతకుముందు పోలీసులు పలు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు.

సర్పంచుల చలో అసెంబ్లీకి వెళ్ల కుండా పంచాయతీ ఛాంబర్ అధ్యక్షుడు వైవీబీ రాజేం ద్రప్రసాద్‌ను ఉయ్యూరులో పోలీసులు అడ్డుకున్నారు. రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రతినిధులను మందడంలో అరెస్ట్ చేసి తుళ్లూరు పోలీస్ స్టేషనుకు తరలించారు.

## సామాన్యుల కష్టాలపై చర్చిద్దామంటే

# టీడీపీ సభ్యుల సస్పెన్షన్

- నిత్యావసరాల ధరలపై వాయిదా తీర్మానం ఇచ్చిన టీడీపీ
- తిరస్కరించిన స్పీకర్ తమ్మినేని
- ఆందోళన చేసిన టీడీపీ సభ్యులు
- ఒకరోజు పాటు సస్పెండ్ చేసిన స్పీకర్



అమరావతి: నిత్యావసరాల ధరలు పెరిగి, సామాన్యులు పడుతున్న ఇబ్బందులపై చర్చిద్దామని పట్టుబట్టిన టీడీపీ సభ్యులను అసెంబ్లీనుండి సస్పెండ్ చేశారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల రెండోరోజు మంగళవారం సభ ప్రారంభమైన వెంటనే పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలపై తెలుగుదేశం సభ్యులు వాయిదా తీర్మానాన్ని ప్రవేశ పెట్టగా స్పీకర్ తమ్మినేని సీతారాం తిరస్కరించారు. గంటా శ్రీనివాసరావు రాజీనామాను ఆమోదించినట్లు స్పీకర్ వెల్లడించారు. తర్వాత సభలో సంతాప తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఇటీవల మరణించిన మాజీ ఎమ్మెల్యేలకు సంతాపంగా సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. వాయిదా తీర్మానంపై చర్చ చేపట్టాలని డిమాండ్ చేస్తూ టీడీపీ సభ్యులు ఆందోళనకు దిగారు. పెరిగిన ధరలతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని... ఈ అంశంపై చర్చించాల్సిందేనని పట్టుపట్టారు. అయితే, టీడీపీ సభ్యుల ఆందోళనను స్పీకర్ పట్టించుకోలేదు. టీడీపీ సభ్యుల నిరసనల మధ్యే గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ మొదలైంది. వైసీపీ సభ్యుడు సుధాకర్‌బాబు ప్రసంగిస్తుండగా టీడీపీ సభ్యులు తమ ఆందోళనను కొనసాగించారు. ఈ క్రమంలో టీడీపీ సభ్యులపై సుధాకర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్‌ను టచ్ చేస్తున్నారని మండిపడ్డారు. మరోవైపు స్పీకర్ చైర్ వద్ద బల్లలు చరిచి తెలుగుదేశం సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. బాదుడే బాదుడు అంటూ నినాదాలు చేశారు. పోడియం, స్పీకర్ స్థానం వద్ద ఉండి నిరసన తెలిపారు. దీంతో స్పీకర్ తమ్మినేని సీతారాం సభకు కొంత సేపు టీ విరామం ఇచ్చారు.

విరామం అనంతరం సభ తిరిగి ప్రారంభమవగా..మళ్ళీ వాయిదా తీర్మానంపై చర్చకు టీడీపీ ఎమ్మెల్యేలు పట్టుబట్టారు. సైకో పోవాలి... సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. పప్పులు, ఉప్పులు బాదుడే బాదుడు అంటూ మళ్ళీ పోడియం వద్దకు వెళ్లి టీడీపీ సభ్యులు నినాదాలు చేశారు. వైసీపీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి మాట్లాడుతుండగా టీడీపీ సభ్యులు నినాదాలు కొనసాగించారు. ఈలలు వేసి నిరసన వ్యక్తం చేశారు. దీంతో అసహనం వ్యక్తం చేసిన అబ్బయ్య చౌదరి.. ఈలలు.. బయటకు వెళ్లి వేయండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ సభ్యులు తమ ఆందోళన కొనసాగించిన నేపథ్యంలో స్పీకర్ వారిని ఒకరోజు పాటు సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. సస్పెన్షన్ తీర్మానం చదువుతున్న సమయంలోనూ స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి టీడీపీ ఎమ్మెల్యేలు నినాదాలు చేశారు. సస్పెండ్ చేసిన టీడీపీ ఎమ్మెల్యేలు బయటకు వెళ్లకపోవడంతో వెంటనే వెళ్ళాలని స్పీకర్ ఆదేశాలు జారీ చేశారు. మార్షల్స్ వచ్చి టీడీపీ ఎమ్మెల్యేలను బయటకు తీసుకెళ్లారు. ఈలలు వేసుకుంటూనే టీడీపీ ఎమ్మెల్యేలు బయటకు వెళ్లారు.

### సస్పెండ్ అయిన ఎమ్మెల్యేలు

కింజరాపు అచ్చెన్నాయుడు, నందమూరి బాలకృష్ణ, బెందాళం అశోక్, గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు, ఆదిరెడ్డి భవానీ, బుచ్చయ్య చౌదరి, చినరాజప్ప, నిమ్మల రామానాయుడు, గద్దె రామ్మోహన్, గొట్టిపాటి రవికుమార్, ఏలూరి సాంబశివరావు, గోలా బాలవీరాంజనేయస్వామి.

# దళితులంటే ఇంత ద్వేషమెందుకు జగన్‌రెడ్డి?

## - బూర్ల రామాంజనేయులు



ప్రత్తిపాడు, చైతన్యరథం: గత 59 నెలలుగా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పాలనలో అనునిత్యం వెల్లడౌతున్న దళిత వ్యతిరేక వైఖరిని రాష్ట్రంలోని దళిత సమాజం గుర్తించిందని, త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో జగన్‌రెడ్డికి, అధికార పార్టీకి దళిత ప్రజానీకం తగిన శాస్తి చేయనున్నారని గుంటూరు జిల్లా ప్రత్తిపాడు శాసనసభ నియోజకవర్గ సమన్వయకర్త బూర్ల రామాంజనేయులు స్పష్టం చేశారు. దళిత సమాజం అనుభవిస్తున్న కనీవినీ ఎరుగని దళిత వ్యతిరేకత మూలాలు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పెత్తందారీ మానసికతలో ఉన్నాయని ఆయన వివరించారు. ఇప్పటి వరకు దళితులపై దాదాపు ఆరు వేల దాడులు జరిగి, వందమంది దళితులు మరణాలకు గురైనా కనీసం ఒక్కసారి కూడా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి స్పందించి ఖండించలేదని, ఇటువంటి వైఖరితో దళితులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారని, ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రతీకారం తీర్చుకోవడానికి వారంతా సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.

గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం గనికపూడి గ్రామంలో సోమవారం సాయంత్రం నుండి ఐదు గంటలకు పైగా రామాంజనేయులు పర్యటించి దాదాపు 150 దళిత, ముస్లిం, హిందూ కుటుంబాల సభ్యులతో మాట్లాడారు. 'బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారంటీ' పథకంలోని పలు అంశాలను ఆయన ప్రజలకు వివరించి ఈ పథకం క్రింద చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల సంతకాలతో కూడిన బాండ్లను తీసుకోవాలని సూచించారు. అనంతరం దళితవాడలోని చర్చి ఎదుట జరిగిన బహిరంగసభలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ దళితులపై దాడులను అరికట్టకపోవడమే కాకుండా ఇతర దళిత వ్యతిరేక చర్యల ద్వారా కూడా జగన్‌రెడ్డి ప్రభుత్వం వారికి చేస్తున్న అన్యాయాలను ఎండగట్టారు. దళిత బిడ్డ అయిన డాక్టర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అందరితోపాటు దళితులకు ప్రసాదించిన హక్కులను కూడా జగన్‌రెడ్డి కాలరాస్తున్నారని ఆయన విమర్శించారు. దళితుల ఆత్మగౌరవంపై నిరంతరం జరుగుతున్న దాడులు రాజ్యాంగస్ఫూర్తిని ఉల్లంఘించడమేనని ఆయన అన్నారు. సమసమాజ స్థాపనను ఆశించిన అంబేద్కర్ స్ఫూర్తికి ముఖ్యమంత్రి నిరంతరం తూట్లు పొడుస్తున్నారని, ఇది ముఖ్యమంత్రి పెత్తందారీ మానసికతకు ప్రత్యక్ష తార్కాణమని ఆయన వివరించారు. గత చంద్రబాబు ప్రభుత్వ హయాంలో దళితుల సంక్షేమం కోసం చేపట్టిన పలు పథకాలను జగన్‌రెడ్డి రద్దు చేయడం ఆయన దళిత వ్యతిరేకతకు మరో నిర్దిష్ట తార్కాణమని రామాంజనేయులు వివరించారు. దళిత యువకుల ఉన్నత విద్య కోసం చంద్రబాబు ప్రవేశపెట్టిన అంబేద్కర్ విదేశీ విద్యను జగన్‌రెడ్డి రద్దు చేయడం పట్ల ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత తేదేపా ప్రభుత్వం ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా దళితుల స్వావలంభనకు చేపట్టిన పలు పటిష్టమైన చర్యలను గుర్తు చేస్తూ వాటిని నిర్వీర్యం చేసిన జగన్‌రెడ్డి దళిత వ్యతిరేకతను రామాంజనేయులు ఎత్తిచూపారు.

ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన రెండు బహిరంగసభల్లో ప్రసంగించిన రామాంజనేయులు చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని ఆరు పథకాలను విపులంగా వివరించారు. ఒక్కొక్క పథకం కింద ప్రతి కుటుంబానికి లభించనున్న ఆర్థిక సహాయాన్ని వివరించి.. పేద, దళిత, గిరిజన, మైనార్టీ కుటుంబాలను త్వరలో అధికారంలోకి రానున్న తేదేపా-జనసేన ప్రభుత్వం లక్షాధికారులుగా మార్చనున్న తీరును వివరించినప్పుడు ప్రజల కరతాళధ్వనులతో తమ ఆనందాన్ని తెలియజేశారు. ఆయన ప్రసంగిస్తుండగానే పలువురు సభికులు జగన్ హయాంలో తమ కోల్పోయిన పలు పథకాలను ఎత్తిచూపారు.

గత చంద్రబాబు ప్రభుత్వ పాలనను నేటి జగన్‌రెడ్డి దుష్పరిపాలనను బేరీజు వేసుకొని త్వరలో జరగనున్న ఎన్నికల్లో తేదేపా-జనసేన కూటమికి భారీ విజయాన్ని అందించాలని రామాంజనేయులు కోరారు. ఐదు గంటల పాటు గ్రామంలో జరిగిన రామాంజనేయులు పర్యటనలో అన్ని వర్గాల ప్రజలు ఎంతో హుషారుగా పాల్గొని ఎన్నికల అనంతరం జరగనున్న అధికార మార్పుకు అద్దంపట్టారు. ఈ పర్యటన సందర్భంగా గ్రామంలో నిర్మాణంలో ఉన్న జగన్ కాలనీ పనులను రామాంజనేయులు పరిశీలించారు. 30 మందికిపైగా దళితులతో పాటు ఇతర పేదలకు 36 ఇళ్లు మంజూరు అవ్వగా గత మూడేళ్లలో కేవలం ఆరు ఇళ్లు మాత్రమే నిర్మాణంలో ఉన్న పరిస్థితిని గమనించి దళితులు, పేదల పట్ల ముఖ్యమంత్రి జగన్ నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఐదు గంటల పాటు సాగిన ఈ పర్యటనలో ప్రత్తిపాడు మండల తేదేపా అధ్యక్షుడు గింజుపల్లి ప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మహబూబ్ సుభాని, ఇతర స్థానిక నేతలు కాసు సుబ్బారెడ్డి, భాగ్యారావు, గింజుపల్లి వెంకటేశ్వరరావు, వెలవలి వెంకట సుబ్బారావు, నవీన్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

# నాన్న రాజ్యం.. కొడుకు భోజ్యం

- అసాంఘిక శక్తులుగా వైసీపీ పుత్రరత్నాలు
- అమాత్యులు, ఎమ్మెల్యేల పిల్లల దందాగిరీ
- కోట్లకు కోట్లు మింగేసిన వైనం..
- ఒక్కొక్కరి అక్రమార్జన వంద కోట్లకు పైబడే..
- నియోజకవర్గాలను పీల్చి పిప్పిచేస్తున్న వైనం
- షాడో పాలనకు డేరా లేపిన వైసీపీ రాజకీయం

**కొడుకుల్ని వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్న తండ్రులు!**

దున్న చేలో మేస్తే.. దూడ గట్టునుంటుందా?

వైసీపీ మంత్రులు,ఎమ్మెల్యేల సంతానం బాగోతానికి అచ్చంగా సరిపోయే నిఖార్సు పోలికిది. తండ్రుల ప్రోత్సాహంతో సంతానం రెచ్చిపోతోంది. నాన్నల అం డదండలతో నియోజకవర్గాల మీదకు ఎగబడుతోంది. అయ్యల అధికారాన్ని దోపిడీకి వారసత్వంగా చేసు కుంది. అవినీతి.. అంతకుమించి అరాచకంతో షాడో పాలనకు డేరా లేపుతోంది.

నియోజకవర్గం అబ్బ సొత్తన్నట్టు.. జనమిచ్చిన అధికారం జన్మహక్కన్నట్టు -ఊళ్లకు ఊళ్లను వేళ్లతో పెకిలించుకుపోతున్న రాజకీయ సంతానాన్ని ఒక్క వైసీపీ ఏలుబడిలోనే చూడగలం. వీళ్లు దున్నేసిన, దోచేసిన, మింగేసిన, నమిలేసిన మొత్తాలను చూస్తే.. -తివిరి ఇసుమున తైలంబు తీయవచ్చన్న భర్తృహరి మాటలు గుర్తుకురాకపోవు.

రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నేతల పుత్రరత్నాలు ఈ ఐదేళ్ల లో సాగించిన దురాగతాలు మిక్కిలికి మిక్కిలి. తండ్రి శాంక్షన్ చేస్తే కొడుకు అద్దుపడతాడు. కొడుకు ప్రణాళిక రూపొందిస్తే తండ్రి అమలుచేస్తాడు. ఇలాంటి ఘటనలు కోకొల్లలు.

నియోజకవర్గంలో ఏపని జరగాలన్నా -అరాచక పుత్రరత్నాల అనుమతి, అనుగ్రహం ఉండితీరాలి. పుత్రరత్నాలే షాడో ఎమ్మెల్యేలుగా మారి అరాచకాలను కొనసాగిస్తున్న ఉదంతాలు వైసీపీ ఏలుబడిలో ఎన్నో. అవినీతి సంపాదనలో శతకం (వంద కోట్లు) కొట్టనివాడు ఒక్కడూ లేడనడం అతిశయోక్తి కాదు. నియోజకవర్గాలే సామ్రాజ్యాలుగా అవినీతి దందాలో ఆరితేరి, వసూలు ప్రావీణ్యాన్ని చూపిస్తున్న పుత్రరత్నాల ఫ్యాక్ట్ రిపోర్ట్ ఇది. భావితరాలను ఉద్ధరించడానికి కొందరు రాజకీయ అరంగేట్రానికి ఉవ్విళ్లూరుతున్నారు కూడా.

వీరి దందాల విలువెంత? ఒకవేళ టికెట్ సంపాదిస్తే.. -వైసీపీ అనే పార్టీ గుడారంలో టికెట్ సంపాదించా లంటే వీరి అర్హతల వాల్యూ సరిపోతుందా? ఒక్కసారి సింహావలోకనం చేద్దాం.

**శ్రీకాకుళం నియోజకవర్గానికి వైసీపీ ఏలిక -ధర్మాన ప్రసాదరావు. రెవిన్యూ మంత్రి. ఈయన పుత్రరత్నం -బీటెక్ చదివిన ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు. అక్రమ సంపాదన..కాస్త అటూ ఇటుగా -రూ. 180 కోట్లు.**



**అరాచకాలు:** శ్రీకాకుళం రూరల్ మండలంలో ఇసుక ర్యాంపులపై పెత్తనం. పాత్రునివలస లేఅవుట్‌లో కమీషన్ల దందా. కొండల్ని పిండి చేసి అమ్ముకున్న మైనింగ్ అనుభవం ఇతని ప్రత్యేకత. నియోజకవర్గంలోని కాలేజీలు, కంపెనీల యాజమాన్యాలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి డబ్బులు వసూలు చేయడంలో దిట్ట. తండ్రి శాఖలోకి అనధికారికంగా చొరబడి.. రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తూ.. వచ్చే ప్రతి ఫైలు వివరాలు తెలుసుకుంటూ.. ఆ సమాచారాన్ని క్యాష్ చేసుకోవడం ఇతని హాబీ. జిల్లాలో కాంట్రాక్టర్ల నుంచి 15శాతం వరకు ట్యాక్స్ వసూలు చేయడం ఇతని దందా ప్రావీణ్యానికి పరాకాష్ట.

**నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే - బడ్డుకొండ అప్పలనాయుడు. తండ్రిస్థానం కోసం ఉవ్విళ్లూరుతున్న డిగ్రీ చదివిన కొడుకు మణిదీప్. ఆడుతూ పాడుతూ.. రూపాయి అటూ ఇటుగా ఇతని అక్రమ సంపాదన -రూ. 110 కోట్లు.**



**అరాచకాలు:** తంగుడుబిల్లి పంచాయతీ సర్వే నెం.172లో అక్రమ మైనింగ్ ఇతని రొటీన్ వ్యవహారం. గ్రానైట్ క్వారీలు, సెటిల్‌మెంట్లు, పేకాట శిబిరాలు నిత్యకృత్యం. కాంట్రాక్టర్ల నుంచి డబ్బు వసూలులో, దొంగ పత్రాలు సృష్టించి అక్రమ భూదందాలు నిర్వహించడంలో ఘనుడు. ఇతని జోక్యం లేకుండా రిజిస్ట్రేషన్ వ్యవహారాలు సాగవు, ఇతనికి ముడుపులు చెల్లించకుండా పోస్టింగులు పడవు.

**గాజువాక నియోజకవర్గ ఎమ్మెల్యే - తిప్పల నాగిరెడ్డి. డిగ్రీ చదివిన పుత్రరత్నం దేవన్‌రెడ్డి. తెరవెనుక రాజకీయానుభవంతో -తెరమీదకు రావాలన్నదే ఇతని ధ్యేయం. దందాలో అతగాడు సంపాదించింది.. -రూ. 110 కోట్లు.**



**అరాచకాలు:** దొంగ పత్రాలు సృష్టించి ఖాళీ జాగాలను కబ్జా చేయడం నాన్నతో అబ్బిన విద్య. పారిశ్రామికవేత్తల నుంచి డబ్బులు వసూలులో ఆరితేరిన తనం. చిన్నదైనా.. పెద్దదైనా -అపార్ట్‌మెంట్ నుంచి రూ.10 లక్షల చొప్పున వసూలు చేయడంలో సమన్యాయం పాటించటం. కొండలు తవ్వకం, పారిశ్రామికవేత్తలను బెదిరించటం, వాటా ఇవ్వకపోతే అక్రమ కేసులు బనాయించడాన్ని ప్రాథమిక స్థాయిలోనే వంటబట్టించుకున్న నేర్పరి. తొలి ప్రయత్నంగా -70 ఎకరాల అసైన్డ్ భూమి రికార్డులు మార్చి కొట్టేయడంలో డిస్టింక్షన్‌లో పాసయ్యాడు. మట్టి, ఇసుక దందాల్లో అనిర్వచనీయ పాత్ర ఇతనిది.

**చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే -కరణం బలరాం. ఎంబీఏ చేసిన పుత్రరత్నం -కరణం వెంకటేష్. రాజకీయాల్లోకి ప్రవేశించి తండ్రి అవినీతి సామ్రాజ్యాన్ని మరో మెట్టు పైకి తీసుకెళ్లాలన్న కోరిక ఇతనిది. అటూ ఇటుగా సంపాదన -రూ. 90 కోట్లు.**



**అరాచకాలు:** అక్రమంగా అసైన్డ్ భూముల్ని కొల్లగొట్టడం ఇతగాడి హాబీ. చీరాలనుంచి అక్రమంగా గుప్పెడు ఇసుక తరలించాలన్నా, తవ్వకాలకు ఈయన పర్మిషన్ కావాలి. ప్రతి కాంట్రాక్టులో 15 శాతం కమిషన్ ఇక్కడ అనధికార రూల్. రేషన్ దందా, అధికారులకు బెదిరింపులు తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని సాగించే వ్యవహారాలు.

**తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే -కొట్టు సత్యనారాయణ. దేవాదాయ మంత్రి కూడా. డిగ్రీతో చదువు సరిపెట్టేసి.. తండ్రి చెప్పుల్లో కాళ్లుపెట్టి రాజకీయ దందాలో మాస్టర్స్ చేడానికి సిద్ధమైన కొడుకు కొట్టు విశాల్. దగ్గర దగ్గర సంపాదన -రూ. 150 కోట్లు.**



**అరాచకాలు:** తండ్రికి మంత్రి పదవి రావడంతోనే -నియోజకవర్గాన్ని అవినీతికి ల్యాండ్‌మార్క్ చేశాడు. డ్రగ్స్‌కు బానిసగా మారిన ఇతగాడు.. చీకటి పడితే సృష్టించే అరాచకం అంతా ఇంతా కాదు. గంజాయి అమ్మకాల్లో వాటాలు సరేసరి. కాంట్రాక్టర్ల దగ్గర డబ్బు వసూలు, మంత్రి వ్యవహారాల్లో అతి జోక్యం ఇతని నిత్యకృత్యాలు.

**నూజివీడు నియోజకవర్గ ఎమ్మెల్యే -మేకా ప్రతాప్. రాజకీయానికి పెద్ద చదువులతో పనిలేదు కనుక -డిగ్రీతో మమ అనిపించేసి.. అరంగేట్రం కోసం అరాటపడుతున్న కొడుకు -మేకా వేణుగోపాల్. అక్రమ దందాలో సంపాదించింది, రమారమి -రూ. 140 కోట్లు.**



**అరాచకాలు:** అధికారులకు వార్నింగులిస్తూ.. ఇసుక, మట్టి తవ్వకాల దందాను యథేచ్ఛగా సాగించటం. అగిరిపల్లి, వలసపల్లి, వేలపల్లిలో ఇసుక మాఫియాను నిరాఘాటంగా నడిపించటం. 118 ఎకరాల అటవీ భూముల కబ్జా, రెవెన్యూ రికార్డులు తారుమారు చేసి భూముల కబ్జాలో రికార్డు సృష్టించాలనేది ఇతగాడి సంకల్పం.

**మచిలీపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే -పేర్ని నాని. బీటెక్ చదువుతో బోర్‌కొట్టి రాజకీయాల్లో చక్రం తిప్పడానికి తొందరపడుతున్న కొడుకు -పేర్ని కిట్టు. కాస్త అటూ ఇటుగా ఇతగాడి సంపాదన -రూ. 190 కోట్లు**



**అరాచకాలు:** బీచ్ రోడ్డులో అసాంఘిక కార్యకలాపాలు ఇతగాడి కనుసన్నల్లో సాగుతుంటాయి. ఇళ్ల పట్టాల పేరిట పాల్పడిన అవినీతికి లెక్కలేదు. కార్పొరేషన్‌లో జరిగే ప్రతి పనిలో 20శాతం పేర్ని ట్యాక్స్ వసూలు సర్వసాధారణం. మంగినపూడి కరగ్రహారంలో 100 ఎకరాల చెరువుల ఆక్రమణ.. తిరుగులేని అవినీతికి పరాకాష్ట.

**జగ్గయ్యపేట నియోజకవర్గ ఎమ్మెల్యే -సామినేని ఉదయభాను. పుత్రరత్నం -బీటెక్ చదివిన సామినేని వెంకటకృష్ణప్రసాద్. రాజకీయాల్లోకి వచ్చి అవినీతి అక్రమాల్లో తండ్రిని మించిన తనయుడు అనిపించుకోవడానికి అరాటపడుతున్నాడు. సంపాదన, ఇంచుమించు -రూ. 160 కోట్లు.**



**అరాచకాలు:** తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని -మున్సిపాలిటీల్లో బలమైన రాజకీయేతర శక్తిగా పేరు తెచ్చుకున్నాడు. ప్రతి పనిలోనూ 20 శాతం కమీషన్ నిరాఘాటంగా అమలవుతోంది. సెగ్మెంట్‌లో సాంఘిక కార్యకలాపాలు ఈయన కనుసన్నల్లోనే సాగుతుంటాయి. ఇతర రాష్ట్రాలకు గ్రావెల్, ఇసుక తరలింపు ముఖ్య ఆదాయ వనరు. సెటిల్‌మెంట్లు, దందాలు, బిల్డర్లను బెదిరించి డబ్బు వసూలు, గంజాయి, డ్రగ్స్ అమ్మకాల్లాంటివి ఇతగాడి రొటీన్ యాక్టివిటీస్.

చైతన్యరథం

# నాన్న రాజ్యం.. కొడుకు భోజ్యం

**రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే -జక్కంపూడి రాజా. అన్నంతటివాడు కావాలన్న సంకల్పంతో.. అన్న జాడల్లో అడుగులేస్తున్న గ్రాడ్యుయేట్ తమ్ముడు -జక్కంపూడి గణేష్. ఏదో తనకు చేతనైనంతగా సంపాదించింది. -రూ.120 కోట్లు.**



**అరాచకాలు:** రాజానగరం, శ్రీకృష్ణపట్నం తదితర ప్రాంతాల్లో అక్రమ మైనింగ్. ఇళ్ల పట్టాల దందాలో పట్టలేనంత అవినీతి. భవిష్యత్ అవసరాల కోసం బ్లేడ్ బ్యాచ్‌లను పెంచి పోషించడం ఇతని ముందు చూపు. పోలీసుల విధులకు అటంకం కలిగిస్తూ.. పేకాట క్లబ్బులను దిగ్విజయంగా నిర్వహిస్తూ.. కాలేజీ యాజమాన్యాల దగ్గర డబ్బులు వసూలు ఇతగాడి స్పెషలైజేషన్.

**చిలకలూరిపేట నియోజకవర్గ ఎమ్మెల్యే -విడదల రజని. ఆరోగ్య మంత్రి కూడా. అధికార దుర్వినియోగంతో నియోజకవర్గంలో రాజ్యాంగేతర శక్తులుగా ఎదిగిన భర్త విడదల కుమారస్వామి లేదా మరిది విడదల గోపి ఎన్నికల తెరపైకి వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. కూడబెట్టిన మొత్తం ఇంచుమించుగా -రూ.210 కోట్లు.**



**అరాచకాలు:** పేరుకి రజని మంత్రే అయినా పెత్తనం వీళ్లదే కనుక -పేదల ఇళ్ల స్థలాల్లో లెక్కలేనన్ని అక్రమాలు సాగించారు. పేదల నోరుకొట్టి రేషన్, ప్రభుత్వ ఖజానాకు చిల్లుపెట్టి మట్టి, మద్యం అమ్మకాల్లో విడదల గోపి ప్రమేయం ఒకింత ఎక్కువే. పంటల కొనుగోళ్లలో దళారుల వ్యవస్థ తెచ్చి రైతుల నుంచి భారీగానే డబ్బులు వసూలు చేశారు. మంత్రి పేరుతో దందాలు, శాఖాపరమైన వ్యవహారాల్లో జోక్యం, అధికార మదంతో ప్రత్యర్థులపై దాడులు, అక్రమ కేసులు.. ఇలాంటి దుష్ట కార్యక్రమాలన్నీ వీరిద్దరి కనుసన్నల్లోనే సాగిపోతుంటాయి.

**తిరుపతి నియోజకవర్గ ఎమ్మెల్యే -భూమన కరుణాకర్‌రెడ్డి. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ కూడా. లండన్‌లో మాస్టర్స్ చేసి, ఆంధ్ర రాజకీయాల్లో నాలుగు రాళ్లు వెనకేసుకోడానికి వచ్చిన కొడుకు -భూమన అభినయరెడ్డి. దందాలతో ఇతగాడు వెనకేసింది సమారుగా -రూ.200 కోట్లు.**



**అరాచకాలు:** టీటీడీ నిధుల దుర్వినియోగంలో కనిపించని పాత్రధారి. అరాచక శక్తిగా మారి మున్సిపాలిటీలో అనుచిత జోక్యంతో వ్యవహారాలు చక్కబెడుతుంటాడు. -షాడో ఎమ్మెల్యేగా దందాలు ఇతని రాజకీయ సామర్థ్యానికి నిలువుటద్దం. అవసరాల మేరకు టీటీడీ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం సరదా. పాండిచ్చేరి నుంచి అక్రమంగా మద్యం తెచ్చి అమ్మకాలు సాగిస్తుంటాడు. గంజాయి అమ్మకాల్లో గణనీయమైన పాత్ర పోషిస్తుండటం గమనార్హం.

**పుంగనూరు నియోజకవరానికి ఎమ్మెల్యే -పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. అమాత్యులు కూడా. పార్టీలో చిత్తూరు జిల్లాకు పెద్దాయన అన్న పేరు. ఎంబిఏ చదివిన కొడుకు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి. రాజంపేట ఎంపీగా ఇప్పటికే రాజకీయానుభవం సంపాదించారు. పుంగనూరునే కాదు, జిల్లానే ఏలేద్దామన్న ఆశతో ఉన్నారు. తక్కువలో తక్కువ ఇతగాడి సంపదన -రూ.340 కోట్లు.**



**అరాచకాలు:** శివశక్తి డెయిరీ పేరుతో రైతులను దోపిడీ చేశారు. అమిగానిపల్లి, ఉప్పరపల్లిలో అక్రమ తవ్వకాలకు పాల్పడ్డాడు. జిల్లాలో కాంట్రాక్టర్ నుంచి డబ్బులు వసూలు దందా మామూలే. పీలేరు, పుంగనూరుతోపాటు అనేక నియోజకవర్గాల్లో భూదందాలు, సెటిల్‌మెంట్లతో నిత్యం బిజీగా వుండే రాజ్యాంగేతర శక్తి.

**కమలాపురం నియోజకవర్గానికి ఎమ్మెల్యే -పోచిమరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి. బీటెక్ చదివిన కొడుకు రామాంజులరెడ్డి రాజకీయ అరంగేట్రానికి సిద్ధం. అవినీతిలో తండ్రిని దాటిన తనయుడిగా పేరు తెచ్చుకునే సంకల్పం ఈయనది. సంపాదన రమారమి -రూ.220 కోట్లు.**



**అరాచకాలు:** కమలాపురం, పెండ్లిమర్రిలో డీకేటీ భూముల కబ్జా ఈయన చలవే. వైసీపీలోని చాలామంది నేతల్లాగే ఇసుక, గ్రావెల్ అక్రమ తవ్వకాలు రొటీన్. ఇందుకూరు, కొమ్మాది పంచాయతీల్లో 400 ఎకరాల కబ్జా, సెటిల్‌మెంట్లు, భూదందాలతోపాటు కొత్త కుంభకోణాలకూ శ్రీకారం.

**తాడిపత్రి నియోజకవర్గ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి. తండ్రి అధికారపు నీడలో పెరిగి పెద్దవాడై, బీటెక్ పూర్తిచేసిన కొడుకు హర్షవర్ధన్‌రెడ్డి.. రాజకీయ ప్లేస్‌మెంట్ కోసం చూస్తున్నారు. ఇతగాడి సంపాదనా రమారమి -రూ.220 కోట్లు.**



**అరాచకాలు:** తాడిపత్రిలో ఏమూలన అపార్ట్‌మెంట్ కట్టినా రూ.10 లక్షల కప్పం ఈయనకు కట్టితీరాలి. ఎస్‌జేకే స్టీల్‌ప్లాంట్‌లో బినామీ పేరుతో వాటాలున్నాయి. గుత్తిలోని జక్కలచెరువులో క్రషర్ పెట్టి అక్రమాలు, ఎటువంటి బిల్లులు లేకుండా గ్రానైట్ గ్రావెల్ తవ్వకాలు, పొరుగు రాష్ట్రాలకు తరలిచినా.. ప్రశ్నించేవాళ్లే లేరు. రోడ్లు, అభివృద్ధి కార్యక్రమాల్లో టెండర్లను రింగ్ చేసి నచ్చిన వారికి వచ్చేలా చర్యలు తీసుకోగల స్పెషలిస్ట్. ప్రతిపక్ష నేతలపై భౌతిక దాడులు, అక్రమ కేసులు, పోలీసు వ్యవహారాల్లో జోక్యంతో క్షణం తీరిక లేనంత బిజీ.

**ఆదోని నియోజకవర్గానికి ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి. డిగ్రీ పూర్తి చేసిన కొడుకు మనోజ్‌రెడ్డి -అక్రమ సంపాదనలో ఆరితేరారు. ఆడుతూ పాడుతూ సంపాదించింది సుమారుగా -రూ.130 కోట్లు.**



**అరాచకాలు:** మట్కా, అక్రమ ఇసుక రవాణా, భూకబ్జాలలో ఆరితేరిన వాడు. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో అక్రమ మద్యం అమ్మకాలను సాగిస్తున్నాడు. రియల్ ఎస్టేట్ వెంచర్ వేయాలంటే ఇతగాడికి కప్పం కట్టాల్సిందే. రేషన్ బియ్యం దారిమళ్లింపు, అక్రమ గోడౌన్ల నిర్మాణం షరామామూలే. ఇసుక అక్రమ రవాణాను ప్రశ్నిస్తే రైతులపై, అధికారులపై దాడులు వేయించగలడు. ప్రభుత్వ కార్యాలయాల్లోనే బరితెగించి సెటిల్‌మెంట్లు చేసిన అనుభవం తక్కువేం కాదు.

**బనగానపల్లి నియోజకవరానికి ఎమ్మెల్యే కాటసాని రాంరెడ్డి. బీటెక్ చదివిన కొడుకు కాటసాని ఓబుల్‌రెడ్డిని రాజకీయ చిత్రపటంపై చూడాలన్నది తండ్రి కోరిక. ఓబుల్‌రెడ్డి ఆకాంక్ష కూడా అదేకనుక -ఏర్పాట్లు చేసుకుంటున్నారు. వెనకేసిన అక్రమార్జన ఇంచుమించు -రూ.160 కోట్లు.**



**అరాచకాలు:** నంద్యాల, బనగానపల్లిలో భూదందాలలో విశేష అనుభవం. పేకాట క్లబ్బులు, మట్కాల నిర్వహణ మామూలే. సెటిల్‌మెంట్లు, భూదందాల్లో ఓబుల్‌రెడ్డి పాత్ర కీలకం. ప్రతిపక్ష పార్టీల నేతలను బెదిరించటం, అవసరమైతే భౌతిక దాడులు, అక్రమ కేసులకు వ్యూహ రచన. పోలీస్ స్టేషన్‌లోనే సెటిల్‌మెంట్లు.. తండ్రీవాటు అధికార దుర్వినియోగానికి నిలువెత్తు నిదర్శనం.

# వైసీపీని గద్దె దించడమే లక్ష్యంగా పనిచేయాలి

- ప్రజలకు మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పిలుపు



ఆళ్లగడ్డ (చైతన్యరథం): అన్ని వర్గాలను, వ్యవస్థలను నాశనం చేసిన వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించడమే లక్ష్యంగా పని చేయాలని ప్రజలకు మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పిలుపునిచ్చారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రుద్రవరం పట్టణంలో ఆమె ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వైసీపీకి చెందిన పలువురు భూమా అఖిలప్రియ అధ్వర్యంలో పార్టీలో చేరారు. వారికి ఆమె పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... సైకో పాలనను అంతమొందించి జగన్‌ను ఇంటికి సాగనంపాలన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, రాష్ట్ర పున: నిర్మాణం టీడీపీతోనే సాధ్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు.

### బొజ్జల సుధీర్ రెడ్డి సమక్షంలో

# టీడీపీలోకి భారీ చేరికలు



శ్రీకాళహస్తి చైతన్యరథం: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ఊరందూరు గ్రామం నుంచి తెలుగుదేశంపార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి సమక్షంలో ఏపీ సీడ్స్ హమాలీ పి. మునెయ్య, ఎన్.ఈశ్వర్ రెడ్డి, హరిబాబు, పీ.మోహన్ రెడ్డి, మునికృష్ణా రెడ్డి, టీ. వెంకటేష్, చెంగల్ రాయల్, వరమ్మ, రమణమ్మ, చంద్రమ్మ, రాధమ్మ, జ్యోతి, భారతి, సరోజమ్మ లక్ష్మి, కామాక్షి, అనసూయ, ఏపీ సీడ్స్‌లో పనిచేసే కూలీలు 120 మంది హమాలీలను తెలుగుదేశం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ అధికార ప్రభుత్వం ఆగడాలను బలి అయిపోతున్న శ్రీకాళహస్తిలోని ఏపీ సీడ్స్ కూలీలు, టి యం వి కండ్రిగ గ్రామ ప్రజలు తెలుగుదేశంపార్టీలో భారీగా చేరారని పార్టీలో చేరిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మరో 70 రోజుల తర్వాత తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని స్థానిక ఎమ్మెల్యేగా గెలుపొంది వెంటనే, ఏపీ సీడ్స్ ప్రభుత్వం అధీనంలో ఉండేటట్లు కార్యాచరణ చేపడతారని తెలియజేశారు. అనంతరం ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం నందు 1లక్ష 20వేల కింటాల్లో ధాన్యం వచ్చేదని తద్వారా కూలీలకు పుష్కలంగా పని లభించేదని, ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత 16 వేల కిటాలకి మాత్రమే ధాన్యం రావడంతో కూలీలకు గిట్టుబాటు కావడం లేదని స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి పలుమార్లు తమ సమస్యలు చెప్పిన పట్టించుకోకపోవడంతో నేడు తాము తమ సమస్య పరిష్కార దిశగా కార్యాచరణ చేపట్టండి అంటూ బొజ్జలసుధీర్ రెడ్డితో ఒక వారం ముందు మాట్లాడామని తెలుగుదేశం పార్టీ అధికారంలో రాగానే శ్రీకాళహస్తి ఏపీ సీడ్స్ కూలీల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## దోచుకోవడం దాచుకోవడమే వైసీపీ లక్ష్యం

- బొజ్జల రిషిత రెడ్డి ఆగ్రహం



శ్రీకాళహస్తి (చైతన్యరథం): వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా పరిపాలన చేస్తోందని, నియోజకవర్గంలో ఎక్కడ అభివృద్ధి అనేది లేదని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్... రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని మండిపడ్డారు. మంగళవారం ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి మండలంలోని కుంటిపూడి, రామానుజ పల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమం లో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ రంగినేని చెంచయ్య నాయుడు,యూనిట్ ఇంచార్జి రవిల్ల రమేష్, సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి,రాంబాబు నాయుడు,పాపి రెడ్డి, రవీంద్రనాద్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి,రాఘవులు, శివ తదితరులు పాల్గొన్నరు.

# జగన్ పాలనలో జాడలేని అభివృద్ధి: కాలవ



రాయదుర్గం చైతన్యరథం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనలో అరాచకం, విధ్వంసం తప్ప అభివృద్ధి జాడలెక్కడా కనిపించడం లేదని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు విమర్శించారు. అనంతపురం జిల్లా రాయదుర్గంలోని 13వ వార్డులో వైసీపీకి చెందిన 30 కుటుంబాలను పార్టీ కండువా కప్పి టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగన్ రెడ్డి పాలనలో పెరిగిన నిత్యావసరాల ధరలతో పేద, మధ్యతరగతి కుటుంబాల జీవనాలు చిన్నాభిన్నం అయ్యాయన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఏమి తినలేని, కొనలేని దుస్థితికి వైసీపీ సర్కార్ తీసుకొచ్చిందన్నారు. జగన్ గెలిచాక తొమ్మిది సార్లు కరెంట్ చార్జీలను పెంచాడన్నారు. వంట గ్యాస్ ధరలు కూడా మూడింతలు పెరిగాయన్నారు. చంద్రబాబు పాలనలో నిత్యావసరాల ధరలు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేవని కాలవ గుర్తు చేశారు. రాష్ట్రంలో పేదల వ్యతిరేక ప్రభుత్వం నడుస్తోందన్నారు. చంద్రబాబు పాలనతోనే సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. దుర్మార్గమైన జగన్మోహన్ రెడ్డి పాలనను రాష్ట్రం నుండి తరిమి కొట్టడానికి టీడీపీ-జనసేన కూటమిలు అహర్నిశలు శ్రమిస్తున్నాయన్నారు. సైకిల్ గుర్తుపై ఓటేసి రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడిని, రాయదుర్గంలో తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, జనసేనా ఇంఛార్జి కరెగౌడ మంజునాథ, వార్డు ఇన్‌ఛార్జి నాగరాజు నాయక్, ఏటూరు కుమార్, కురుబ ప్రహ్లాద, తమ్మన్న, మండల కన్వీనర్ కురుబ హనుమంతు, కౌన్సిలర్ ప్రశాంతి, మాజీ కౌన్సిలర్లు కద్దిపుడి మహబూబ్ బాషా, గాజుల వెంకటేశులు, పోరాళ్ళ పురుషోత్తం, బండి భారతి, కేదిమి తిప్పేస్వామి, బంగి శంకర్, వేణు, ఇనాయత్, వై.వెంకటేశులు, ఎస్సీ సెల్ మల్లీ , దాసరి సత్తి తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు భరోసానిచ్చేందుకే జయహో బీసీ: గౌరు చరితరెడ్డి



పాణ్యం (చైతన్యరథం): వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీసీలకు రక్షణ కరువైందని, వారికి రక్షణ కల్పించే దిశగా భరోసా ఇచ్చేందుకు టీడీపీ జయహో బీసీ కార్యక్రమం నిర్వహిస్తోందని పాణ్యం నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ గౌరు చరితరెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం కల్లూరు చెన్నమ్మ సర్కిల్‌లో నిర్వహించిన "జయహో బీసీ" కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరు చరితరెడ్డి మాట్లాడుతూ... స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించిన ఘనత టీడీపీదేనని, 34శాతం ఉన్న రిజరేషన్లను 24శాతానికి తగ్గించి జగన్‌రెడ్డి బీసీలకు అన్యాయం చేశారన్నారు. బీసీలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం మినహా ఒక్క రూ పాయి నిధులు కూడా వెచ్చించలేదన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీసీ సోదరులను ఇబ్బంది పెట్టిందని, 8 వేల ఎకరాల బీసీల అసైన్డ్ భూములను దోచుకున్నారని అన్నారు. ఆదరణ పథకాన్ని రద్దు చేయడంతో పాటు... ప్రభుత్వం నియమించిన 56 కార్పొరేషన్లకు నిధులు.. విధుల్లేవు లేవన్నారు. జీవో 217 తీసుకొచ్చి మత్స్యకారుల వెన్నెముక విరగ్గొట్టిందని, పట్టు రైతులకు కనీసం సబ్సిడీ ఇచ్చే పరిస్థితిలో ఈ ప్రభుత్వం లేదన్నారు. బీసీ సోదరుల తరఫున పోరాడుతున్న టీడీపీ బీసీ నేతలపై కేసు పెట్టి వేధించడంతో పాటు.. యనమల రామకృష్ణుడు, అయ్యన్న పాత్రుడు, కొల్లు రవీంద్ర, అచ్చెన్నాయుడుపై అక్రమ కేసులు పెట్టారని అన్నారు. ప్రొద్దుటూరులో టీడీపీ నాయకుడు నందం సుబ్బయ్యను చంపేశారని, పల్నాడులో చంద్రయ్యను పీక కోసి చంపేశారని అన్నారు. బీసీలు బలహీనులు కాదు.. బలవంతులన్నదే తెలుగుదేశం నినాదమని, పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలకు సముచిత స్థానం కల్పించింది తెలుగుదేశమేనన్నారు. వచ్చే ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాలు వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని గౌరు చరిత రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు నియోజకవర్గం టీడీపీ ఇన్ ఛార్జ్ గౌరు వెంకట రెడ్డి, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నవరత్నాల పేరుతో నవమోసాలు

### మండిపడ్డ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి



డోన్ (చైతన్యరథం): నవరత్నాల పేరుతో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నవ మోసాలు చేసిందని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం డోన్ పట్టణంలోని 7వ వార్డులో పర్యటించిన ఆయన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అందించే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. జగన్ రెడ్డి నవరత్నాల పేరుతో రాష్ట్ర ప్రజలను నవమోసాలు చేశారని, నిత్యావసర ధరల పెరుగుదలతో సామాన్య ప్రజల నడ్డి విరిచారని అన్నారు. పెట్రోల్, డీజిల్, విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు, చెత్తపన్ను, మరుగుదొడ్డి పన్నులు అంటూ ప్రజల్ని పీల్చి పిప్పి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారని, వైసీపీ ఐదేళ్ల పాలనలో పంచభూతాల్ని సైతం దోచుకున్నారని సుబ్బారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాలనలో అభివృద్ధి శూన్యమని, రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని లూటీ చేస్తున్న జగన్ అండ్ కో

- వచ్చే ఎన్నికల్లో వైసీపీకి తగిన బుద్ధి చెప్పాలి
- సత్యసాయి జిల్లా టీడీపీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ



పుట్టపర్తి (చైతన్యరథం): ఏపీలో బీసీల గుర్తింపు తీసుకొచ్చిన పార్టీ ఏదైనా ఉందంటే అది టీడీపీ మాత్రమేనని శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ వ్యాఖ్యానించారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పుట్టపర్తి మున్సిపల్ జిల్లా కేంద్రం మూడవ వార్డులో ఆయన ఇంటింటి ప్రచారం చేపట్టారు. టీడీపీ హయాంలో బీసీలకు పెద్దపీట వేయడం జరిగిందని, బడుగు బలహీన, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కులాలకు ఎక్కువ శాతం రిజర్వేషన్ కల్పించిన ఏకైక ప్రభుత్వం టీడీపీనే అని అన్నారు. సంక్షేమం, అభివృద్ధిని కుల,మత, ప్రాంతాలకు బేధాలు లేకుండా అందించారని అన్నారు. ప్రజల కష్ట సుఖాల్లో టీడీపీ అండగా నిలిచిందన్నారు. నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని సామకోటి ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమం పేరుతో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని లూటీ చేస్తుందని, రూ.10 ఇచ్చి రూ.100 లాగేస్తుందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందిస్తామని అన్నారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని సామకోటి ఆదినారాయణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ చట్టంతోనే బీసీలకు రక్షణ

### - జయహో బీసీ కార్యక్రమంలో పాల్గొన్న మొహమ్మద్ నసీర్



గుంటూరు (చైతన్యరథం): బీసీ చట్టంతోనే బీసీలకు రక్షణ కల్పించబోతున్నామని గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మొహమ్మద్ నసీర్ వ్యాఖ్యానించారు. మంగళవారం గుంటూరు లోని శ్రీరామయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నుముకని, పార్టీలో బీసీలకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. బీసీల అభ్యున్నతికి ఎన్టీఆర్ , చంద్రబాబు ఎంతో కృషి చేశారని అన్నారు.

వైసీపీ అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి... చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బీసీలపై మారణ హోమం సృష్టించారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీకి అండగా ఉన్నారనే కక్ష సాధింపు చర్యలతో టీడీపీ బీసీ నాయకుల్ని అరెస్టులతో వేధించారని, బీసీ కార్యకర్తలను కిరాతకంగా చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ అంటనే బీసీల పార్టీ అని... టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో బీసీ సంఘాలు ఒకేతాటిపైకి వచ్చి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని నసీర్ పిలుపునిచ్చారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ రక్షణ చట్టాన్ని అమలు చేసి బీసీలను రక్షిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. .

## టీడీపీ కార్యకర్తపై

# వైసీపీ శ్రేణుల హత్యాయత్నం దారుణం

- నిందితులను కఠినంగా శిక్షించాలి
- మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు డిమాండ్



వినుకొండ (చైతన్యరథం): రొంపిచర్ల మండలం తురిమెళ్ళలో వైసీపీ నాయకులు టీడీపీ కార్యకర్త శ్రీనివాసరావుపై జరిపిన హత్యాయత్నాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, నిందితులను కఠినంగా శిక్షించాలని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు డిమాండ్ చేశారు. బైక్‌పై వెళుతున్న శ్రీనివాసరావును వైసీపీ శ్రేణులు విచక్షణారహితంగా హత్య చేయాలని ఆటో తో ఢీ కొట్టి ఇనుప రాడ్లతో దాడికి పాల్పడి హత్యాయత్నం చేయటం అత్యంత దుర్మార్గమన్నారు. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలోనే వైసీపీ శ్రేణులు టీడీపీ కార్యకర్త శ్రీనివాసరావుపై అత్యాయత్నానికి పాల్పడ్డారని అన్నారు. పల్నాడు జిల్లాలో రోజురోజుకు వైసీపీ గుండాలు పెట్రేగిపోయి అల్లర్లు, దాడులు, హత్యాయత్నాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. పోలీసుల సమక్షంలోని వీధి రౌడీల్ల కర్రలు, రాడ్లు పట్టుకొని వీరంగం సృష్టిస్తూ అల్లర్లు సృష్టిస్తున్న సంఘటనలు ఉన్నాయని అన్నారు. పల్నాడు జిల్లాలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ టీడీపీ కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్న వైసీపీ రౌడీ మూకపై పోలీసు ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో టీడీపీ కార్యకర్త శ్రీనివాసరావుపై హత్యాయత్నానికి పాల్పడిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

# కందుకూరులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టమే లక్ష్యం

### - 4వ వార్డులో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఇంటూరి



కందుకూరు (చైతన్యరథం): పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టడమే లక్ష్యమని, నియోజకవర్గ ఇంచార్జి ఇంటూరి నాగేశ్వరరావు భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో హామీ ఇచ్చారు. కోవూరు రోడ్డు తూర్పు వైపు, 4వ లైన్ నుంచి 7వ లైన్ వరకు ప్రాంతాల్లో రోడ్లు, సైడ్ కాలువలు ఏర్పాటు చేయలేదని, పరిసరాలన్నీ కంపు కొడుతున్నాయని స్థానికులు నాగేశ్వరరావు దృష్టికి తెచ్చారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ, కందుకూరు పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టడమే లక్ష్యమని, ఎన్నికలకు ముందు స్థానిక ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి కోతలు కోశారని విమర్శించారు. మరి వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఒక్కచోటైనా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించారా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా చెత్తతో పేరుకుపోయిన సైడ్ కాలువలు, మురికి నీరు నిల్వ ఉన్న ప్రాంతాలకు నాగేశ్వరరావును తీసుకెళ్లి స్థానికులు చూపించారు. ముక్కు పిండి పన్నులు వసూలు చేస్తూ, కనీసం చెత్తను కూడా తొలగించలేని చెత్త ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి రికార్డ్ సృష్టించారని ఎద్దేవా చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి పనుల కోసం పాతిక కోట్లు ఇచ్చేస్తున్నా అని జగన్ ఊదరగొట్టారని, ఆ సొమ్ములు ఎందుకు తీసుకు రాలేకపోయారో స్థానిక శాసనసభ్యుడు సమాధానం చెప్పాలన్నారు.

రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో, 4 వ వార్డుకు అధిక ప్రాధాన్యత ఇచ్చి రోడ్లు, సైడు కాలువలు నిర్మిస్తామని ఇంటూరి నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేయడం, యువతకు ఉద్యోగాలు ఇవ్వటం పక్కనబెట్టి మత్తు పదార్థాలకు బానిసలను చేయడం, సంపూర్ణ మద్యపాన నిషేధం పేరుతో మడమ తిప్పటం, విపరీతమైన అప్పులు, అభివృద్ధి లేకపోవడం... ఇవన్నీ జగన్ వైఫల్యాలేనని నాగేశ్వరరావు పేర్కొన్నారు. అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యతనిస్తూ, అభివృద్ధి సంక్షేమాన్ని పరుగులు పెట్టించగల సత్తా ఉన్న ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు ఒక్కరేనని, ఈసారి అందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలని నాగేశ్వరరావు కోరారు.
పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షుడు మద్దా మనోహర్, వార్డు నాయకులు పువ్వాడి రమేష్, నందనవనం రాము, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటర్ కార్డులు అడుగుతున్న

# వాలంటీర్లను నిలదీయండి

### - ప్రజలకు టీడీపీ నేత కోవెలమూడి రవీంద్ర సూచన



గుంటూరు (చైతన్యరథం): గెలుపు కోసం అడ్డదారులు తొక్కుతున్న వైసీపీ నేతలు బరితెగించి వాలంటీర్ల ద్వారా ఓటర్ కార్డులు అడుగుతున్నారని, వాలంటీర్ల ద్వారా సేకరించిన సమాచారం మేరకు టీడీపీ సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తున్నారని... ఓటర్ కార్డులు అడుగుతున్న వాలంటీర్లను నిలదీయండి అని నియోజకవర్గ ప్రజలకు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర సూచించారు. ఈ మేరకు మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వచ్చే ఎన్నికల్లో ఓడిపోతామే భయంతో వైసీపీ గెలుపుకోసం అడ్డదారులు తొక్కుతుందన్నారు. ఓట్ల తొలగింపు కోసం సామ దాన భేద దండోపాయాలను ఉపయోగిస్తుందని కాబట్టి ఓటర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇటీవల ఇచ్చిన కొత్త ఓటర్ జాబితాలో డబల్ ఎంట్రీలు, చనిపోయిన వారి ఓట్లు ఉన్నాయని అన్నారు. ఎక్కడో చిలక లూరిపేటకు చెందిన ఓట్లను కూడా పశ్చిమ నియోజకవర్గంలో చేర్చడం దుర్మార్గమన్నారు. దొంగ ఓట్ల నమోదుపై ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని రవీంద్ర డిమాండ్ చేశారు. అనంతరం టీడీపీ ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ కార్యక్రమంలో పాల్గొన్న కోవెలమూడి... నియోజకవర్గంలోని క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ ఛార్జ్ లకు జాబితా పరిశీలన, బాబుష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ, టెలీగ్రామ్ బాట్, మన టీడీపీ యాప్ పై ప్రత్యేక శిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి కనకాచారి, ఈరంటి వర ప్రసాద్, మానం శ్రీనివాస్, కొమ్మినేని కోటేశ్వరావు,కసుకుర్తి హనుమంతరావు, రాజీవ్ ఆనంద్ రావిపాటి సాయి కృష్ణ, చింతకాయల వెంకటసాయి, పంచుమర్తి శేషు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద కొడుకులా చంద్రబాబు.. చిన్న కొడుకులా నేను తోడుంటా

### - సమస్యల్లేని పల్లె సీమలే లక్ష్యంగా అభివృద్ధి చేస్తానని రెండో రోజు 'పల్లెబాట'లో వర్ల కుమార్ రాజా హామీ



పామర్రు (చైతన్యరథం): అభివృద్ధికి కేంద్రంగా, సమస్యల్లేని పల్లె సీమలకు నిలయంగా నియోజకవర్గాన్ని తీర్చి దిద్ది చూపిస్తానని పామర్రు టీడీపీ ఇంఛార్జి వర్ల కుమార్ రాజా అన్నారు. పామర్రు మండలం ఉండ్రపూడి, పోలవరం, జమ్మిదగ్గుమిల్లి, రాపర్ల, ఉరుటూరు, గ్రామాలలో 'పల్లెబాట' రెండో రోజు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించారు. కానీ నేడు రోడ్లు లేవు. కాల్వల్లో మురుగు తీసే దిక్కు లేదు. దోమల బెడద. పందుల రొదతో పల్లెల్లోని ప్రజల అవస్థలు వర్ణనాతీతం. చంద్రబాబు గ్రామ గ్రామానా సిమెంటు రో డ్లు వేయించారు. ఎల్.ఈ.డీ దీపాలు ఏర్పాటు చేశారు. పంచాయతీ, అంగన్వాడీ భవనాలు కట్టించారు. కానీ నేడు రాష్ట్రంలోని ఏ గ్రామానికి వెళ్లినా గుంతల్లేని రోడ్డు లేదు. కాలువల్లో పూడిక తీసే దిక్కు లేదు. ఇలాంటి పరిస్థితికి కారణమైన జగన్ రెడ్డిని, ఎమ్మెల్యేని రాష్ట్రం నుండి తరిమి కొట్టాల్సిన సమయం ఆసన్నమైంది. ఇలాంటి నిరంకుశ పాలనకు చరమగీతం పాడుదాం. గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం. హామీ ఇస్తున్నా. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చే బాధ్యత నేను తీసుకుంటాను. పంచాయతీలకు నిధులు కేటాయించి బలోపేతం చేసి తీరుతానని వర్ల కుమార్ రాజా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, పామర్రు మండల అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, పార్లమెంటు నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల అధ్యక్ష కార్యదర్శులు,రాపర్ల ఎంపీటీసీ కోనపరెడ్డి సుబ్బారావు, పామర్రు మండల జనసేన అధ్యక్షులు గుంప గంగాధర్,గ్రామ అధ్యక్ష కార్యదర్శులు, తెలుగుయువత, తెలుగు మహిళలు,అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గిరిజనుల్ని చిన్న చూపు చూసిన జగన్ రెడ్డి : ధారు నాయక్



పల్నాడు జిల్లా (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి గిరిజనులను చిన్న చూపు చూస్తుందని, గిరిజనులపై దాడులు పెరిగిపోయానని రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం ధారు నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మంగళవారం నాడు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి సీఎం జగన్ ఇప్పటికీ పరదాలు కట్టుకుని తిరుగుతున్నాడని, రాష్ట్రంలో గిరిజనుల పై దాడులు విపరీతంగా పెరిగిపోయాయి ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీలో గిరిజనులను ఉన్నత విద్యకి పూర్తిగా దూరం చేశారని, వైసీపీ ప్రభుత్వం గిరిజనులను చిన్నచూపు చూస్తుందని, గిరిజనులకు రావాల్సిన అన్ని సంక్షేమ పథకాలను రద్దు చేశారన్నారు. గత టీడీపీ హయాంలో వెనుకబడినటువంటి తండాలను అభివృద్ధి చేశామని, ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చాక తండాలకు నిధులు కేటాయించటం లేదని, ప్రజలకు సరైన వసతులు కూడా లేవని, కనీసం మంచి నీరు కూడా లేక అవస్థలు తండా వాసులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఏజెన్సీలలో అయితే ఐటిడిఎఫ్ బ్యూరోలు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నారని, ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర తన నియోజకవర్గానికే పరిమితం అయ్యారని, అవినీతి గురించి మాట్లాడే నైతిక హక్కు తనకి లేదని, ఐటిడిఎల్ లో లంచాలు తీసుకుంటూ అవినీతి కి పాల్పడుతున్నారని అన్నారు.
ఎన్నికల ముందు వైసీపీ ప్రభుత్వం ఎస్టీలకు ఉచిత విద్యుత్ అని చెప్పి. గిరిజనులకు దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారని , సీఎం జగన్మోహన్ రెడ్డి గిరిజనులను నిలువునా మోసం చేశారని, గిరిజనులకు న్యాయం జరగాలంటే, గిరిజనులు అందరూ కలిసి కట్టుగా టీడీపీకి ఓటు వేసి అధికారంలోకి తీసుకురావాలని ధారునాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు గొట్టిపాటి జనార్ధన్ బాబు, మన్నన్ షరీఫ్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి చిన్నా నాయక్, నరసరావుపేట నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు సింహాద్రి గంగాధర్, సుంకర ఉమా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


సైకో పోవాలి
సైకిల్ రావాలి
జగన్ రెడ్డి.. నిన్ను దింపడానికి
మేం సిద్ధం
దగా డీఎస్సీ కాదు..
మెగా డీఎస్సీ ఇవ్వాల్సిందే
నిరుద్యోగుల నిరసనలు
మేము సిద్ధం
ఏపీ హేట్స్
జగన్